


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, శనివారం 18-12-2021 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 78 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ఎన్ఏడీ ఫ్లై ఓవర్‌ను జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

**అదే వేదిక నుంచి రూ.186 కోట్ల విలువ గల 7 ప్రాజెక్టులు ప్రారంభం**





విశాఖపట్నం (విజయభాను న్యూస్ ) : విశాఖ నగర వాసులు ఎదురు చూస్తున్న ఎన్ఏడీ ఫ్లై ఓవర్ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం జాతికి అంకితం చేశారు. దీనితో పాటు విశాఖ మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (వి.ఎం.ఆర్.డి.ఎ) ఆధ్వర్యంలో రూ.186 కోట్లతో చేపట్టిన పలు ప్రాజెక్టులను లాంఛనంగా ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ముందుగా ఆయన గన్నవరం నుంచి విశాఖపట్టణం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఈ క్రమంలో చోడవరం ఎమ్మెల్యే ధర్మ శ్రీ, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, నర్సీపట్టణం ఎమ్మెల్యే సాయిశంకర్, అనకాపల్లి ఎమ్మెల్యే అమర్నాథ్, పాయకరావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, యలమంచిలి

తరువాయి 2లో..

## శోభాయమానంగా ఉడా పార్కు

**- కొత్త హంగులతో అందుబాటులోకి వచ్చిన సుందర వనం**
**- ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి**





విశాఖపట్నం (విజయభాను న్యూస్ ) : విశాఖ సాగర తీరంలో అందాలకు చిరునామా మారిన ఉడా పార్కు సుందరీకరణ పనుల అనంతరం శుక్రవారం అందుబాటులోకి వచ్చింది. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా మహా విశాఖ నగర పాలక సంస్థ (జి.వి.ఎం.సి) ఆధ్వర్యంలో సుమారు రూ.61 కోట్లు వెచ్చించి నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఉడా పార్కు వేదికగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం సాయంత్రం ప్రారంభోత్సం జరిగింది. ఈ క్రమంలో రూ.33.50 కోట్లతో ఉడా పార్కులో చేపట్టిన అభివృద్ధి పనులను, రూ.11.45 కోట్లు వెచ్చించి జగదాంబలో నిర్మించిన

తరువాయి 2లో..

## రాజధాని రైతులు చేసిన పాపం ఏమిటి?

**తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు**



తిరుపతి: రాజధాని రైతులు చేసిన పాపం ఏమిటని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటించాలని కోరుతూ న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు చేపట్టిన అమరావతి రైతుల మహాపాదయాత్ర ముగింపు సందర్భంగా చిత్తూరు జిల్లా తిరుపతిలో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొన్నారు. సభావేదికపై జై అమరావతి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ.. "అమరావతి న్యాయస్థానం నుంచి తిరుమల వరకు పాదయాత్ర చేసిన మీ అందరినీ అభినందిస్తున్నా. 45 రోజులు 450 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది. అమరావతి ఉద్యమం మొదలైనప్పటి నుంచి దాదాపు 180 మంది చనిపోయారు. వేల సంఖ్యలో కేసులు పెట్టారు. ఒక్క పాదయాత్రలోనే 2,500 మందిపై వందకు పైగా కేసులు పెట్టారు. ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిన దద్దమ్మ ప్రభుత్వం

## ప్రధాని మోదీకి భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం



థింపు: భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మరో అరుదైన గౌరవం లభించింది. ప్రధాని మోదీని పొరుగు దేశం భూటాన్ తమ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'నాడగ్ పెల్ గి ఖోర్లో' తో సత్కరించింది. భూటాన్ నేషనల్ డేను పురస్కరించుకుని ఈ అవార్డును ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ దేశ ప్రధానమంత్రి లోటయ్ షెరింగ్ ట్విటర్ వేదికగా వెల్లడిస్తూ ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. "భూటాన్ రాజు ఆదేశాల మేరకు భారత ప్రధాని నరేంద్రమోదీకి దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని ప్రకటిస్తున్నాం. గత కొన్నేళ్లుగా ఆయన అందిస్తున్న స్నేహపూర్వక సహకారం, ముఖ్యంగా కొవిడ్ సమయంలో మోదీ అందించిన మద్దతుకు గుర్తింపుగా ఈ అవార్డును అందిస్తున్నాం. భూటాన్ ప్రజల తరఫున మీకు(మోదీకి) శుభాకాంక్షలు. ఈ పురస్కారానికి మీరు ఎంతగానో అర్హులు. ఈ అవార్డు అందుకునేందుకు మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం" అని భూటాన్ ప్రధాని కార్యాలయం నేడు ప్రకటన విడుదల చేసింది. కాగా.. ఇప్పటికే సౌదీ అరేబియా, అఫ్గానిస్థాన్ దేశాలు ప్రధాని మోదీని తమ దేశ అత్యున్నత పౌర పురస్కారాలతో సత్కరించాయి. అమెరికా సైన్యం అందించే అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన 'లెజియన్ ఆఫ్ మెరిట్'ను మోదీకి అప్పటి దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహూకరించిన విషయం తెలిసిందే.

## ఏపీలో ఉద్యోగుల ఉద్యమానికి తాత్కాలిక విరామం

అమరావతి: పీఆర్సీతో పాటు పెండింగ్‌లో ఉన్న 70 డిమాండ్లను పరిష్కరిస్తామంటూ ప్రభుత్వం నుంచి హామీ రావడంతో ఉద్యోగ సంఘాలు ఉద్యమానికి తాత్కాలిక విరామం ప్రకటించాయి.

ఉద్యోగులు లేవనెత్తిన అంశాలపై దశలవారీ పరిష్కారంకోసం లిఖితపూర్వక హామీ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించడంతోనే ఉద్యమ కార్యాచరణను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు ఏపీ జేఏసీ, ఏపీ జేఏసీ అమరావతి సంఘాలు ప్రకటించాయి.

**సజ్జలతో ఉద్యోగ సంఘాల నేతల భేటీ**

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో ఇవాళ సాయంత్రం ఉద్యోగ సంఘాల నేతలు భేటీ అయ్యారు. పీఆర్సీ, ఇతర డిమాండ్లపై సజ్జల చర్చించారు. సమావేశం ముగిసిన తర్వాత ఏపీ జేఏసీ ఛైర్మన్ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎంతో మాట్లాడి తుది నిర్ణయం తీసుకుంటామని సజ్జల చెప్పారని తెలిపారు. పీఆర్సీపై సోమవారం నిర్ణయం తీసుకుంటారని, మిగతా 70 డిమాండ్లపైనా చర్చించి నిర్ణయం


తరువాయి 2లో..






## ఎంపీలకు బాధ్యత గుర్తు చేసేందుకే డిజిటల్ క్యాంపెయిన్

**జనసేన అధినేత పవన్ కల్యాణ్**




అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దు అనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జనసేన అదినేత పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందుకోసం ఈ నెల 18, 19, 20 తేదీల్లో డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. వైకాపాకు 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలు ఉండి కూడా ఉక్కు పరిశ్రమకు అనుకూలంగా గళం విప్పలేకపోయారని.. పైగా కేంద్రానిదే బాధ్యత అంటూ తప్పించుకునే ధోరణిలో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వారికి వారి బాధ్యతను గుర్తు చేయాలన్న లక్ష్యంతో డిజిటల్ క్యాంపెయిన్ సాగిద్దామన్నారు. వైకాపా, తెదేపా ఎంపీలు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. డిజిటల్ క్యాంపెయిన్‌లో భాగంగా విశాఖ స్టీల్ ఆంధ్రుల హక్క అనే నినాదాన్ని పార్లమెంట్‌లో గట్టిగా వినిపించాలని కోరుతూ లోకసభ, రాజ్యసభ సభ్యులను సామాజిక మాధ్యమాల ద్వారా విజ్ఞప్తి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ మేరకు 18వ తేదీ ఉదయం 10గంటలకు సామాజిక మాధ్యమాల ద్వారా ఎంపీలను ట్యాగ్ చేసే డిజిటల్ క్యాంపెయిన్ ప్రారంభిస్తున్నట్లు పవన్ కల్యాణ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

"విశాఖ స్టీల్ పరిరక్షణపై మన ఎంపీలకు వారి బాధ్యతను గుర్తు చేయాల్సిన అవసరం ఉందని జనసేన భావించింది. పార్లమెంట్‌లో

తరువాయి 2లో..

# తెలుగు రాష్ట్రాలకు తానా రూ.25 కోట్ల వైద్య విరాళం

**- 2023 లో న్యూ యార్క్ లో తానా మహాసభలు**

**- అమెరికా వచ్చే విద్యార్థులకు పూర్తి సహకారమందిస్తాం**

**- తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు**

విశాఖపట్నం (విజయభాను న్యూస్ ) : రెండు తెలుగు రాష్ట్రాలకు సుమారు రూ.25 కోట్లరూపాయల భారీ విరాళం అందించనున్నామని , అమెరికా నుంచి సముద్ర మార్గం ద్వారా డిసెంబర్ 27 నాటికి విశాఖ చేరుకోనున్నాయని తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు వెల్లడించారు.తానా అధ్యక్షుడు గా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సారి విశాఖవచ్చిన ఆయన ఇక్కడ మీడియా తో శుక్రవారం మాట్లాడారు. విశాఖతో తనకున్న అనుబంధాన్ని,ఇప్పటివరకు చేపట్టిన సేవా కార్యక్రమాలు,భవిష్యత్ లో చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను మీడియాతో పంచుకొన్నారు. అమెరికాలోని ''నార్త్ వెస్టన్ మెమోరియల్ హెల్త్ కేర్ '' , చికాగో సంస్థ కోవిడ్ సంబంధ 25 కోట్లరూపాయల విలువైన వైద్య పరికరాలను రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ఆసుపత్రులకు ఉచితంగా అందజేయడానికి తానా ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు. రెడ్ క్రాస్ ద్వారా వీటిని అవసరమైన చోట ఉచితంగా అందిస్తామని చెప్పారు. తాను పుట్టి పెరిగింది కృష్ణా జిల్లా అయినా సరే విశాఖ జిల్లా పై ప్రత్యేక అభిమానం ఉందని తన తండ్రి విశాఖలోనే ఉద్యోగం చేసారని,అనకాపల్లి అమ్మాయినే తాను వివాహం చేసుకున్నానని చెప్పారు. అమెరికాలో ప్రతీ తెలుగువాడికి గుర్తుకు వచ్చేది తానా సంస్థ అని , తెలుగు వాడి గుండె చప్పుడు లా తానా విస్తృత సేవా కార్యక్రమాలు చేస్తోందని చెప్పారు. . కోవి డ్ సమయంలో తానా టీం స్క్వేర్ ద్వారా అమెరికాలో కరోనా బారిన పడ్డ తెలుగు వారికీ సహాయ సహకార కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. 2011లో తానా టీం స్క్వేర్ కి చైర్మన్ గా ప్రారంభమైన తన ప్రయాణం పదకొండు సంవత్సరాలుగా వివిధ హోదాల్లో సేవ చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నానని చెప్పారు. తానా ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 40వేల మందికి గుండె ఆపరేషన్స్ చేయించామని,

వందకు పైగా స్కూల్స్ మరమ్మతులు చెయ్యడంతో పాటు ,నాలుగు వేల డిజిటల్ స్కూల్స్ ఏర్పాటు చేశామని వివరించారు. తానా ఆదరణ, తానా తోడ్పాటు,ఆపరేషన్ వారధి వంటి కార్యక్రమాలతో పాటు తానా అన్నపూర్ణ పేరుతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎయిడ్స్ రోగులకు అన్నదానం,మెడికల్ క్యాంపు లు నిర్వహించినట్లుతెలిపారు. గ్రేస్ అండ్ బసవతారకం ఇండో అమెరికన్ ఫౌండేషన్ సహకారంతో 150 క్యాన్సర్ క్యాంప్ లను గ్రామీణ ప్రాంతాలలో చేయాలని ఒప్పందం జరిగిందని చెప్పారు. తానా ఆధ్వర్యంలో టెలి ఆరోగ్య కేంద్రం నిర్వహిస్తున్నామని ప్రపంచంలో ఉండే అందరి తెలుగు వాళ్ళకి అందుబాటులో వుండే విధంగా వివిధ ఆరోగ్య సమస్యలకి సంబందించిన సలహాలు సూచనలకు అమెరికా, యూ కే మరియు ఇండియా లో




పేరుగాంచిన ప్రముఖ వైద్యులతో ఒక ప్లాటుఫారంని ఏర్పాటు చేశామని వెల్లడించారు.ఇది పూర్తిగా ఉచితమని .ప్రతి ఆదివారం ఉదయం తొమ్మిది నుంచి పదకొండు గంటల వరకు (తూర్పు ప్రామాణిక సమయం ) జూమ్ కాల్ లో వైద్యులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఇటీవల తన ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ లో సుమారు ఐదొందల మందితో బతుకమ్మ పండుగ ను నిర్వహించామని ,ప్రతి నెలా ఆఖరి ఆదివారం సాహితీ సమావేశం నిర్వహణతో పాటు తానా పాఠశాల లో సుమారు 1500 మందికి తెలుగు నేర్పించడం జరుగుతోందని చెప్పారు.రానున్న రెండేళ్లలో మహిళా సాధికారత కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా ఒక స్ఫూర్తిదాయక మహిళతో ప్రసంగం తన రేడియో ద్వారా అందించే కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. భవిష్యత్ లో ఎక్కువ మందికి స్కాలర్ షిప్స్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అమెరికాలో చదువుకోవడానికి వచ్చే వారికీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. 2023 లో తానా మహాసభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తానా అనేది పూర్తిగా సేవా సంస్థ మాత్రమేనని దీనికి ఎటువంటి పొలిటికల్ అజెండా లేదని స్పష్టం చేశారు. సేవా కార్యక్రమాలు,విద్య ,వైద్యం పైనే తానా దృష్టి సారించిందని ఆ రంగాలలో తమ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు.

## బ్లాక్ చైన్ టెక్నాలజీలో భవిష్య ఉపాది అవకాశాలు

**డి ఎల్ టి ల్యాబ్స్ ఎంఓయు లో గీతం వైస్ ఛాన్సలర్**



సాగర్‌నగర్ : డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ సెక్యూరిటీ ఆర్థిక రంగంలో కీలక భూమిక వహిస్తున్న దృష్యా ఫిన్ టెక్, బ్లాక్ చైన్ నిపుణులకు ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. ప్రపంచంలోని పలు సంస్థలకు బ్లాక్ చైన్ టెక్నాలజీ సేవలు అందిస్తున్న అమెరికాకు చెందిన డిఎల్ఎస్ ల్యాబ్స్ భారతీయ విభాగంతో గీతం శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్న సందర్భంగా వైస్ ఛాన్సలర్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. విశాఖలో ఫిన్ టెక్ వేలీ లోని పలు సంస్థల సూచనల మేరకు గీతం ఫిన్ టెక్ అకాడమీని ఏర్పాటు చేశామని, ఎంబిఎ, బిబిఎమ్ ఫిన్ టెక్ కోర్సులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గీతం ఇంజనీరింగ్,సైన్స్, మేనేజ్ మెంట్ కోర్సులలో అంతర్భాగంగా బ్లాక్ చైన్ టెక్నాలజీ బోధించడానికి ఆసక్తితో ఉన్నామన్నారు. అధ్యాపకులకు ముందుగా ఫ్యాకల్టీ డవలప్ మెంట్ శిక్షణ, వర్క్ షాప్ లద్వారా బ్లాక్ చైన్ పై అవగాహన, ఆసక్తి పెంచుతామన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా విశాఖ, హైదరాబాద్, బెంగళూరు లో గల ప్రాంగణాలలో నూతన కోర్సుల ప్రారంభానికి తాము సిద్దంగా ఉన్నట్లు వైస్ ఛాన్సలర్ వెల్లడించారు. గీతం రిజిస్ట్రార్ డి.గుణశేఖరన్, డి.ఎల్.ఎస్ ల్యాబ్స్ సహ వ్యవస్థాపకుడు అజయ్ సింగ్, గీతం ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.శిరీష , గీతం స్కిల్ డవలప్ మెంట్ సెంటర్ కోఆర్డినేటర్ చిట్టినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**విశాఖ స్మార్ట్ సిటీ వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

## ఘనంగా ప్రి క్రిస్మస్ వేడుకలు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సభ్యుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలను విశాఖ స్మార్ట్ సిటీ వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహిస్తోంది. నగరంలోని ఉషోదయ జంక్షన్ సమీపంలో గల హెడెన్ స్పోర్ట్స్ స్పెషల్ స్కూల్ ప్రాంగణంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించింది. అసోసియేషన్ నేతలు, సభ్యులు దివ్యాంగుల పిల్లల మధ్య క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం పాఠశాలల్లోని విద్యార్థులకు మిఠాయిలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశాఖ స్మార్ట్ సిటీ వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నేత దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నిత్యం పని వత్తిడిలో ఉండే వీడియో జర్నలిస్టులందరం ఈ తరహా వేడుకల్లో పాల్గొనడం మరువలేమని అన్నారు. విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తమ అసోసియేషన్ తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు. హెడెన్ స్పోర్ట్స్ స్పెషల్ స్కూల్ నిర్వాహకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ విద్యార్థుల మధ్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం పట్ల హర్షం వెలిబుచ్చారు. తమ పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని కోరారు. లేదా గతంలో నిర్వహించిన స్థలములో పాఠశాల నిర్వహణకు అధికారులు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

వేడుకల్లో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వై ఆర్ ఎస్ ఎస్ కుమార్, కార్యదర్శి సత్య ప్రసాద్, ఈ. గణేశ్వరరావు, సాయి, నాని, పెందుర్తి సూరిబాబు, సాదిక్, రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

## *21 న జగనన్న సంపూర్ణ గృహ హక్కు పట్టాలు పంపిణీ*



వి మాడుగుల విజయ భాను న్యూస్ : ఈ నెల 21న 2000 మందికి జగనన్న సంపూర్ణ గృహ కు పట్టాల పంపిణీ చేయనున్నట్లు మండల తాసిల్దార్ పి.వి రత్నం తెలిపారు. శుక్రవారంనాడు ఆయన మాట్లాడుతూ జగనన్న గృహ సంపూర్ణ హక్కు పథకం కింద 1700 పాత గృహాలు లబ్ధిదారులకు, 300 మంది పదివేల రూపాయలు చెల్లించిన గృహ లబ్ధిదారులకు కలిపి రెండు వేల మందికి జగనన్న గృహ సంపూర్ణ హక్కు పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు.

## ఉత్సాహంగా సీఎం కఫ్ రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్ని ప్రారంభం

*..క్రీడలతోనే మానసిక ఆనందం*

*..విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మీ*




విజయవాడ : విజయవాడలోని మూలపాడులో గల ఎసీఎ క్రికెట్ కాంఫెక్స్‌లోని ఇంటర్నేషనల్ ట్విన్ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం ఉదయం రాష్ట్రస్థాయి సీఎం కఫ్ జర్నలిస్టుల క్రికెట్ టోర్ని ఉత్సాహవంతమైన వాతావరణంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభ మైంది. రాష్ట్రంలోని నలుమూలలనుంచి హాజరైన జర్నలిస్టు క్రికెటర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సీఎం కఫ్ ప్రారంభోత్సవ వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మీ గూర్చి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మిడియా స్పోర్ట్స్ అసోషియాషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ టోర్నీను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వార్తలు సేకరణలో బిజీగా ఉంటూ నిత్యం పనిఒత్తిడిలో ఉండే జర్నలిస్టులు కోసం ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో మానసిక ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. మరో అతిధి ఎపీఐడిసి ఛైర్‌పర్సన్ పుణ్యశీల రాజకుమార్ మాట్లాడుతూ మంచి స్నేహ పూర్వక వాతావరణంలో జర్నలిస్టుల క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న నిర్వాహులకు అభినందనలు తెలిపారు. ఆత్మీయ అతిధిగా పాల్గొన్న దేవినేని అవినాష్ మాట్లాడుతూ నిత్యం బిజీగా ఉండే జర్నలిస్టుల కోసం మరిన్ని క్రీడా అంశాలలో ఈ స్థాయిలో పోటీలు నిర్వహించడం అవసరం అన్నారు. అలాగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రంలో శ్రీకాకుళం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన వేణుగోపాలరావు మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం అన్ని సదుపాయలతో క్రికెట్ టోర్నీను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం పట్ల ఆయన నిర్వాహుకులు కోనేరు క్రాంతి, కమల్, జగధీష్ అండ్ టీమ్ ను ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం మీడియా జెఎసీ కన్వీనర్ ఎస్.జోగినాయుడు, టోర్నీ నిర్వాహకులు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పచ్చిమగోదావరి, క్రిష్ణ, గుంటూరు, చిత్తూరు. కర్నూలు, కడప తదితర జిల్లాలనుంచి జర్నలిస్టు క్రికెట్ జట్ల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఎన్‌ఏడీ ఫ్లై ఓవర్‌ను జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

ఎమ్మెల్యే కన్నబాబు, పాలకొండ, పాతపట్నం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు ముఖ్యమంత్రిని కలిశారు. కాసేపు వారితో మాట్లాడిన అనంతరం ఎన్.ఎ.డి.కి చేరుకున్నారు. అక్కడ రూ.150 కోట్లు వీఎంఆర్డీఏ నిధులతో నిర్మించిన ఫ్లై ఓవర్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అలాగే రూ.7.60 కోట్లతో పిఠాపురం కాలనీలో నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్ ను, రూ.7.55 కోట్లతో ఆనందరపురం జంక్షన్ నుంచి బోని వరకు 9 కి.మీ. మేర విస్తరించిన రోడ్డును, 7.50 కోట్లతో అభివృద్ధి చేసిన పెదరుషికొండ - బీచ్ మాస్టర్ ప్లాన్ రోడ్డును, 6.97 కోట్లతో అభివృద్ధి చేసిన విశాఖ వ్యాలీ రోడ్డును, 5.14 కోట్లతో చినముషిడివాడలో నిర్మించిన కల్యాణ మండపాన్ని, 1.56 కోట్లతో తాడిచెట్లపాలెంలోని ధర్మానగర్లో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ఎన్.ఎ.డి. వేదికగా మీట నొక్కి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర మంత్రులు కురసాల కన్నబాబు, బొత్స సత్యనారాయణ, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఛీఫ్ విప్ బూడి ముత్యాలనాయుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, స్థానిక ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, గొడ్డేటి మాధవి, బీవీ సత్యవతి, డిప్యూటీ మేయరు బి. శ్రీధర్, ఎమ్మెల్యేలు జి. అమర్ నాథ్, టి. నాగిరెడ్డి, కరణం ధర్మ శ్రీ, ఎ. అదీప్ రాజు, ఎమ్మెల్సీలు వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్, వరదు కళ్యాణి, వీఎంఆర్డీఏ ఛైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్, కలెక్టర్ మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ షా, వీఎంఆర్డీఏ కమిషనర్ వెంకట రమణా రెడ్డి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, జీవీఎంసీ కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా ఉడా పార్కు

మల్టీ లెవెల్ సెమీ ఆటోమెటిక్ కార్ పార్కింగ్ కేంద్రాన్ని, రూ.4.65 కోట్లతో దండు బజార్లో అభివృద్ధి చేసిన ఎంవీడీ ఉన్నత పాఠశాలను, రూ.4.24 కోట్లతో అభివృద్ధి చేసిన హెరిటేజ్ కన్జర్వేషన్ హాలును, రూ.7.16 కోట్లతో అభివృద్ధి చేసిన ఓల్డ్ మున్సిపల్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం స్థానిక పార్కులో కాసేపు పర్యటించి నూతనంగా అభివృద్ధి చేసిన పనులను పరిశీలించారు. ఈ నెల 21న రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న వైఎస్సార్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని ముఖ్యమంత్రి ఉడా పార్కులో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర మంత్రులు కురసాల కన్నబాబు, బొత్స సత్యనారాయణ, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్, చీఫ్ విప్ బూడి ముత్యాలనాయుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, స్థానిక ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, గొడ్డేటి మాధవి, సత్యవతి, ఎమ్మెల్సీలు వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్, వరదు కళ్యాణి, ఎమ్మెల్యేలు ధర్మ శ్రీ, భాగ్యలక్ష్మి, అదీప్ రాజు, కన్నబాబు, వీఎంఆర్డీఏ ఛైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జీవీఎంసీ మేయర్ హరి వెంకట కుమారి, జడ్పీ ఛైర్పర్సన్ సుభద్ర, కలెక్టర్ మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ షా, వీఎంఆర్డీఏ కమిషనర్ వెంకట రమణా రెడ్డి, జేసీలు ఎం. వేణుగోపాల్ రెడ్డి, పి. అరుణ్ బాబు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, జీవీఎంసీ కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీలకు బాధ్యత గుర్తు చేసేందుకే డిజిటల్ క్యాంపెయిన్

ప్లకార్డులు ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. అది మన బాధ్యత. ఇందుకు సంబంధించిన ముఖ్యమైన బాధ్యతను స్వీకరించి వైకాపా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వంతో కలసి ముందుకెళ్లేందుకు మేము సంసిద్ధతతో ఉన్నాం. రాష్ట్ర సమస్యలు, కష్టాలు కేంద్రం దృష్టికి తీసుకెళ్లకపోతే తప్పు చేసిన వాళ్లమవుతాం. స్టీల్ ప్లాంట్ కార్మికులు, కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తాం. స్టీల్ ప్లాంట్ కోసం చేసిన త్యాగాలు, బలిదానాలు మేం మర్చిపోలేదు. తెలంగాణ జిల్లాలకు చెందిన వారూ విశాఖ ఉక్కు సాధనకు ప్రాణ త్యాగం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి. అదే బాధ్యతను గుర్తు చేస్తూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించవద్దని కోరుతున్నాం. మీరు మీ వంతు బాధ్యత నిర్వర్తించాలి. పెట్టుబడుల ఉపసంహరణ వ్యవహారంలో పునరాలోచన చేయాలనే విషయాన్ని కేంద్రానికి తెలియజెప్పాలి'' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## రాజధాని రైతులు చేసిన పాపం ఏమిటి?

ఇది. 2014లో రైతులందరూ ఆలోచించి రాజధాని కోసం పంట భూములు ఇచ్చారు. హైదరాబాద్ అనుభవం ఉందని చెప్పి భూములు తీసుకున్నాం.

జగన్ ఎన్నికల ముందు ఏం చెప్పారు? అసెంబ్లీలో ఏం చెప్పారు? ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టడం నాకిష్టం లేదు.. రాజధానిగా అమరావతి ఉండాలని చెప్పారు. ఎన్నికల ముందు ఏం చెప్పారో గుర్తు తెచ్చుకోవాలి. మడమతిప్పనన్న జగన్.. అమరావతిపై ఎందుకు మాట తప్పారు? అమరావతిపై కుల ముద్రవేస్తున్నారు. ఇక్కడికి వచ్చిన వారందరిదీ ఏ కులం? జగన్ ఇష్టానుసారం చేస్తే కుదరదు. అమరావతి ఏ ఒక్కరిదో కాదు... ప్రజలు కోరుకున్న ప్రజా రాజధాని. అమరావతి మునిగి పోతుందని దుష్ప్రచారం చేశారు. మూడేళ్లలో ఎప్పుడైనా మునిగిందా? అమరావతిలో భూమి గట్టిది కాదన్నారు.. హైదరాబాద్ కంటే గట్టి నేల అని చెన్నై ఐఐటీ నిపుణులు తేల్చారు. ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగిందని అపోహలు సృష్టించారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరగలేదని సుప్రీంకోర్టు కూడా చెప్పింది. వేంకటేశ్వరస్వామి సాక్షిగా చెబుతున్నా... ధర్మ పోరాటంలో అంతిమ విజయం మనదే. త్యాగం, పోరాటం అమరావతి రైతులది. వారి త్యాగం 5కోట్ల ఆంధ్రుల కోసమే'' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

''అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు .. అమరావతి రైతుల భూముల్లోనే ఉన్నాయి. రాజధానికి నిధులు లేవని జగన్ అంటున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా అమరావతిని అభివృద్ధి చేయొచ్చు. అమరావతి భూములతోనే ఆర్థిక వనరులు సమకూర్చుకోవచ్చు. అమరావతిపై ఇప్పటికే రూ.10వేల కోట్లు ఖర్చు చేశాం. అభివృద్ధి అన్ని ప్రాంతాల్లో కావాలి... రాజధాని మాత్రం అమరావతిలో ఉండాలి. అమరావతిని కాపాడుకోవాల్సిన బాధ్యత 5కోట్ల ఆంధ్రులదే. అమరావతి రైతుల పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది. రాజధాని రైతుల త్యాగానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా'' అని చంద్రబాబు అన్నారు. అమరావతి ఉద్యమానికి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఇచ్చిన రూ.5లక్షల విరాళాన్ని చంద్రబాబు చేతుల మీదుగా అమరావతి జేఏసీ ఛైర్మన్ శివారెడ్డికి అందజేశారు.

## ఏపీలో ఉద్యోగుల ఉద్యమానికి తాత్కాలిక విరామం

ఉంటుందని వెల్లడించారు. ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఉద్యమాన్ని పూర్తిగా విరమించలేదని తెలిపారు. తమ డిమాండ్ల పరిష్కారంపై లిఖిత పూర్వక హామీ ఇచ్చారని వెల్లడించారు. ప్రభుత్వానికి అవకాశం ఇచ్చేందుకే ఉద్యమం తాత్కాలిక వాయిదా వేసినట్టు చెప్పారు. సమస్యల పరిష్కార బాధ్యత సీఎంవో అధికారికి ఇస్తామన్నారని వెల్లడించారు.

## అంధకారంలో పిపి.అగ్రహారం గ్రామం

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలం పిపి.అగ్రహారం గ్రామంలో ఆరు నెలలుగా వీధి లైట్లు వెలగకపోవడంతో గ్రామస్థులు అంధకారం లోనే మగ్గుతున్నారు.

పిపి.అగ్రహారంలో సుమారు ఆరు నెలల నుంచి వీధిలైట్లు వెలగడం లేదు. రాత్రి వేళల్లో విషసర్పాలు సంచరిస్తున్నాయని గ్రామస్తులు భయాందోళనలు చెందు తున్నారు. అధికారులు స్పందించి వెంటనే వీధిలైట్లు వెలిగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపికైన శ్రీ చైతన్య విద్యార్థిని



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక రామ్‌నగర్‌లో గల శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పి.కె.స్నేహ వర్షిణి రాష్ట్రస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపిక అయిందని పాఠశాల ప్రిన్సిపల్ భానుగణేష్ తెలిపారు. ఇటీవల 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఆప్‌కాస్ట్) నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో 'కూల్ హెల్మెట్' అనే ప్రాజెక్టు తయారీలో అత్యుత్తమ సృజన, ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవడం అభినందనీయమని, ఎంపికైన విద్యార్థినికి శ్రీ చైతన్య పాఠశాలల ఎ.జి.యం - ఎం.వి.సురేష్, జోనల్ కోఆర్డినేటర్ రాజేష్, ఆర్ఐ ఆశిబాబు శుభాకాంక్షలను తెలియబరిచారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రేష్మ, ఇంఛార్జిలు శంకర్, చంద్రశేఖర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ సంఖ్యలో గిరిజనులు
# ఉద్యోగాలు పొందేందుకు సువర్ణావకాశం

**- 21న చింతపల్లి వైటిసీ నందు మెగా జాబ్ మేళా**

**- ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు విస్తృత ప్రచారం చేస్తున్న ఎంపీడీవో సీతయ్య నాయుడు**

విశాఖపట్నం జిల్లా (చింతపల్లి) (విజయభాను న్యూస్) : మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు అందరూ పాడేరు ఐటీడీఏ పీవో ముఖ్య ఆదేశములు పాటిస్తూ..

తేదీ 21.12.2021 (మంగళవారం) ఉదయం 10 గంటలకు చింతపల్లి వై టి సి నందు జరుగు మెగా జాబ్ మేళాకు మీ గ్రామ సచివాలయముల పరిధిలోని నిరుద్యోగ యువత, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు అందరూ తప్పనిసరిగా హాజరు అయ్యేటట్లు బాధ్యత వహించాలని కోరారు. ఈ మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొనేలా అందరూ కృషి చేయాలని కోరారు. మెగా జాబ్ మేళా విజయవంతం అయ్యేలా మనమందరం కలిసి సహకరించాలని ఐటీడీఏ పీవో ఇచ్చిన పిలుపుమేరకు సుమారు 20 కంపెనీల నుండి ఉద్యోగ అవకాశాలు వస్తున్న భారీ స్థాయిలో యువత ఉద్యోగాలు పొందేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ఆయన ప్రత్యేకంగా కోరుతున్నానని విలేకరులకు తెలిపారు.




# అవకాశాల చుట్టూ సవాళ్లు ఉంటాయి

## ఏయూ ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్



**ఆచార్యులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్**

ఆంధ్రాయూనివర్శిటీ (విజయభాను న్యూస్) : అవకాశాల చుట్టూ సవాళ్లు ఉంటాయని వీటిని సమన్వయం చేసుకుంటూ మనం ముందుకు సాగడం ఎంతో అవసరమని ఏయూ ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శుక్రవారం ఏయూ హెచ్‌ఆర్‌డిసి కేంద్రంలో నిర్వహిస్తున్న ఆచార్యుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఓఎస్‌డి క్రిష్ణమోహన్ మాట్లాడుతూ సానుకూల దృక్పథంతో పనిచేయడం ఎంతో అవసరమన్నారు. సమాజంలో మనకంటూ ఒక ప్రత్యేకత, గుర్తింపును సంపాదించుకోవడం ఎంతో అవసరమన్నారు. మన జీవిత లక్ష్యాలను ఎల్లవేళగా గుర్తుచేసకుంటూ తదనుగుణంగా పనిచేయాలని అన్నారు. స్వీయ గౌరవం ఎంతో అవసరమన్నారు. సానుకూల దృక్పథంతో పనిచేయడం మన మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. వృత్తిని, సమాజాన్ని, కుటుంబాన్ని సమన్వయం చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు చేరువ చేయాలని, విశ్వవిద్యాలయంలో మెరుగైన బోధన, పరిశోధన జరపాలని సూచించారు. విశ్వవిద్యాలంయ అందిస్తున్న శిక్షణ తరగతులు తమకు ఎంతగానో ఉపయుక్తగా నిలచాలయని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరం శిక్షణ పూర్తిచేసుకున్న ఆచార్యులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్‌డిసి సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

## నగర సంకీర్తనలతో మేల్కొలుపు కార్యక్రమాలు



**గోవాడ లో మేల్కొలుపు కార్యక్రమంలో పాల్గొన్న ఏడువాక సత్యారావు భజన బృందం**



**గోవాడ వెంకటేశ్వర ఆలయంలో తిరుప్పావై పట్టిస్తున్న జిటి.ఆచార్యులు**

చోడవరం (విజయభాను న్యూస్) : చోడవరం పట్టణంతోపాటు మండలంలోని గోవాడ, గజపతినగరం, జుత్తాడ, లక్కవరం ,రాయ పు రాజుపేట, లక్కవరం, గవరవరం, గ్రామాలలో ధనుర్మాస ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో గల శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు జి. టి .ఆచార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం తిరుప్పావై నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. గోవాడ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ఏడువాక సత్యారావు స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నగర సంకీర్తనలతో నెల రోజుల పాటు జరిగే మేలుకొలుపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ....

గ్రామంలోని పుర వీధులలో విష్ణు, శ్రీరాముల సంకీర్తనలను ఆలపిస్తూ ఊరేగింపు నిర్వహించారు .గజపతి నగరం గ్రామంలో గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బుద్ధ గంగరాజు మేలుకొలుపు కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం రామాలయంలో అర్చకులు వల్లభ వఝుల కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది భక్తులు మేలుకొలుపు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దర్శించారు.

# ఈ నెల 21న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి



గొలుగొండ (విజయభాను న్యూస్) : ఈ నెల 21న ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు కోరారు. శుక్రవారం రక్తదానంకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ రక్తదాన శిబిరానికి ప్రతీ పంచాయతీ నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, వైస్ ఎంపిపి ఆదినారాయణ, పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ఖోఖోలో వైఎన్ పాకల ఆశ్రమ స్కూల్ విద్యార్థుల క్రీడా ప్రతిభ

కొయ్యూరు (విజయభాను న్యూస్) : జోనల్ స్థాయిలో జరిగిన గిరి విజ్ఞాన సంబరాల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో వైఎన్‌పాకల బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఖోఖోలో ఈ పాఠశాల బాలికలు మొదటి స్థానంలో నిలిచారని హెచ్‌ఎం సుబ్బారావు చెప్పారు. లాంగ్‌జంప్‌లో మైత్రీ మొదటి స్థానం, హైజంప్‌లో రెండో స్థానం దక్కించుకున్నారని ఆయన చెప్పారు. వాలీబాల్‌లో ఈ పాఠశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు.

**IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**O.S.611/2020**

Between :
Canara Bank, SME Branch, Santhipuram, Akkayyapalem, Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff-Bank
And
Sri Venkateswara Jewellery Works, being rep. by its Proprietor Patnala Srinubabu & Another ...Defendants

**SUMMONS**

**To,**
**D-1 : Sri Venkateswara Jewellery Works,**
being rep. by its Proprietor Patnala Srinubabu,
D.No. 44-27-59/1, Opposite Nageswara Gas Agency,
Railway New Colony, Visakhapatnam-530016.
**D-2 : Patnala Srinubabu,** S/o. P. Appala Raju,
aged 37 years, Hindu, R/at D.No. 44-22-14, Ramalayam, Railway New Colony, Visakhapatnam-530016.

Please take notice that the above named plaintiff-Bank has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **30-12-2021** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **30-12-2021 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**P. NAGINI, Advocate**
Visakhapatnam.
**Cell : 9848521975**

**IN THE HON'BLE COURT OF I ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**O.S. 841/2021**

Between :
M/s. Femme Fashions,
A partnership firm, Rep. by its Managing Partner
Rottavalasa Sanyasi Rao ...Plaintiff
And
Kalachina Vijaya Bhaskar ...Defendant

**SUMMONS to Defendant :**
**Kalachina Vijaya Bhaskar,**
R/at D.No. 8-1-11, Varun Samba,
Balaji Nagar, Siripuram,
Visakhapatnam.

The above named plaintiff filed the above suit against you for the relief of permanent injunction restraining the you, your men, supporters and whoever acts on your behalf from ever interfering with the peaceful possession and enjoyment of the schedule Shop Room No.26, UB Complex, Siripuram, Visakhapatnam by the plaintiff and its men, staff and customers and costs etc. The above suit stands posted to **03-01-2022** at **10:30 A.M.** for your appearance before the Hon'ble Court. You are hereby informed to attend before the above Court on the said date with relevant records either yourself in person or through an Advocate duly instructed by you. Failing which the matter will be decided accordingly as per the material available in your absence.

**M.K.S. ASSOCIATES**
**M.S.VENKATESH, M.K. SRINIVAS & M. KAUSHIK,**
Advocates,
**Visakhapatnam.**
**Cell : 9848195285.**

**IN THE HON'BLE COURT OF I ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**I.A.153/2021 in O.S. 841/2021**


**Between :**
M/s. Femme Fashions,
a partnership firm, Rep. by its Managing Partner
Rottavalasa Sanyasi Rao ... Petitioner/Plaintiff
And
Kalachina Vijaya Bhaskar ... Respondent/Defendant

**NOTICE to Respondent/Defendant :**
**Kalachina Vijaya Bhaskar,**
R/at D.No. 8-1-11, Varun Samba,
Balaji Nagar, Siripuram,
Visakhapatnam.

The above named plaintiff filed the above petition against you for the relief of temporary injunction restraining the you, your men or anyone acting on your behalf from interfering with the peaceful possession and enjoyment of the schedule Shop Room No.26, UB Complex, Siripuram, Visakhapatnam by the petitioner and its men till the disposal of the suit. The above petition stands posted to **03-01-2022 at 10:30 A.M.** for your appearance before the Hon'ble Court. You are hereby informed to attend before the above Court on the said date with relevant records either yourself in person or through an Advocate duly instructed by you. Failing which the matter will be decided accordingly as per the material availablein your absence.

**M.K.S. ASSOCIATES**
**M.S.VENKATESH, M.K. SRINIVAS & M. KAUSHIK,**
Advocates,
Visakhapatnam.
**Cell : 9848195285.**

## మానవత్వం చాటుకున్న
# నర్సీపట్నం ఎమ్మెల్యే
## ఉమా శంకర్ గణేష్



**క్షతగ్రాతుడిని 108ను దగ్గరుండి ఎక్కిస్తున్న ఎమ్మెల్యే**

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ మానవత్వం చాటుకున్నారు. శుక్రవారం మాకవరపాలెం మండలం కొండలఅగ్రహారం మాకవరపాలెం మార్గమధ్యలో గుర్తు తెలియని కారు ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనదారుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఇదే సమయంలో విశాఖలో జరగనున్న ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు హాజరయ్యేందుకు వెళుతున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ స్పందించారు. అపస్మారక స్థితిలో ఉన్న బాధితుడిని తక్షణమే 108 అంబులెన్స్‌ను రప్పించి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆయన విశాఖకు పయనమయ్యారు.

**In the Hon'ble Court of the Principal Junior Civil Judge at Bheemunipatnam.**

**O.S.88/2020**

**Between :**
**1) Vanapalli Padmavathi**
**2) Tedlapu Swathi ...Plaintiffs**
**And**
**Madabathula Pentayya & 2 others ...Defendents**

**NOTICE**

**To,**
**Defendent No.2**
**Madabathula Srinivasa Rao, S/o.Pentayya**
**H.No.6-222, K.Kotapadu Village & Mandal**
**Visakhapatnam District.**

పై నెంబరు దావాను యిందిలి వాదులు దావా షెడ్యూలు స్థిరాస్తిని పంపకం (partition) నిమిత్తం దాఖలు చెయ్యగా సదరు దావా నోటీసులు మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా పంపించిననూ, మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే 07-01-2022దీకి** వాయిదా అయి ఉన్నది. కావున **తే 07-01-2022 దీన ఉ 10.30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానించడమగును.

**(By Court Order)**
**S.S.Krishna Rao**
**Advocate**
**Visakhapatnam**
**Cell No: 93980 18169**

Visakhapatnam
Dt.16-12-2021

**మహారాజశ్రీ భీమునిపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**I.A. No.611/2018 IN O.S. 141/2018**

**Between :**
**Bonam Venkatesh and another ...Petitioners**
**and:**
**Iyithi Jagadhamba and 3 others ...Respondents**
**To :**
**Respondent No.3**
**Gunigiri Nagaraja Kumari @ Aruna Kumari**
**W/o. Babu Rao, Hindu, aged 60 years.**
**Kotha Uppada Village,**
**Vizianagaram Dist.**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పై దావాలో వాది గారు మీ మీద ఇంజక్షన్ దావాను మిమ్మల్ని గాని, మీ వారసులను గాని, మీ ఏజెంటులు గాని, మీ బంధువులను గాని దావా షెడ్యూలు ఆస్తిలోనికి రానివ్వకుండా ఉండమని పై దావాను వేసియున్నారు. సదరు దావా వాయిదా **05-01-2022** ఉన్నది. కావున మీరు పై వాయిదాకి పై కోర్టులో ఉదయం **10-30 నిమిషాలకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి మీ తాలుకా వాదనను తెలియజేసుకోవలెను. లేనిచో మీ పరోక్షంలో వాది గారికి అనుకూలంగా తీర్పు చెప్పబడునని ఇందుమూలంగా కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీకు తెలియజేయడమైనది.

**By Order**

భీమునిపట్నం
15-12-2021

**G.Rama Rao**
**వాది తరపు న్యాయవాది**

**మహారాజశ్రీ భీమునిపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.141/2018**

**Between :**
**Bonam Venkatesh and another ...Plaintiffs**
**and:**
**Iyithi Jagadhamba and 3 others ...Defendants**
**To :**
**Defendant No.3**
**Gunigiri Nagaraja Kumari @ Aruna Kumari**
**W/o. Babu Rao, Hindu, aged 60 years.**
**Kotha Uppada Village,**
**Vizianagaram Dist.**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పై దావాలో వాది గారు మీ మీద ఇంజక్షన్ దావాను మిమ్మల్ని గాని, మీ వారసులను గాని, మీ ఏజెంటులు గాని, మీ బంధువులను గాని దావా షెడ్యూలు ఆస్తిలోనికి రానివ్వకుండా ఉండమని పై దావాను వేసియున్నారు. సదరు దావా వాయిదా **05-01-2022** ఉన్నది. కావున మీరు పై వాయిదాకి పై కోర్టులో ఉదయం **10-30 నిమిషాలకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి మీ తాలుకా వాదనను తెలియజేసుకోవలెను. లేనిచో మీ పరోక్షంలో వాది గారికి అనుకూలంగా తీర్పు చెప్పబడునని ఇందుమూలంగా కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీకు తెలియజేయడమైనది.

**By Order**

భీమునిపట్నం
15-12-2021

**G.Rama Rao**
**వాది తరపు న్యాయవాది**

**శ్రీ వరాహలక్ష్మీనృసింహా స్వామి వారి దేవస్థానం, సింహాచలం, విశాఖపట్నం జిల్లా**
**ఆర్.సి.నెం : సి3/4020/2020, తేది. 16.12.2021**
**ఫోన్ నెం. 9885054588**
**తాత్కలిక బహిరంగ వేలం ప్రకటన**

శ్రీ స్వామి వారి దేవస్థానం నందు తేది. 22-12-2021 ఉదయం గం॥11.00 లకు కొండ దిగువ దేవస్థానం కార్యలయం నందు ఒక నెల రోజులకు లైసెన్స్ హక్కులకు తాత్కలిక బహిరంగ వేలం నిర్వమించబడును.

1. దేవస్థానం వారు నిర్దేశించిన ప్రదేశములలో వావాహ శుభకార్యములకు అవసరమగు సప్లయర్స్ మరియు లైటింగ్ ఏర్పాటు చేసుకొనే లైసెన్స్ హక్కు
2. బైరవ గేటు వద్ద కొబ్బరి ముక్కలను ప్రోగు చేసుకొనే లైసెన్స్ హక్కు
3. కొండ పైన కొబ్బరి కాయలు మరియు పూజా సామగ్రి విక్రించుకొనే లైసెన్స్ హక్కు
4. కొండదిగువ బైరవ వాక వద్ద పూజా సామగ్రి విక్రించుకొనే లైసెన్స్ హక్కు
5. కొండపైన పాద రక్షలు బద్ర పరుచుకొనే లైసెన్స్ హక్కు, గురువారం మరియు బుధవారం సంతల ఆశీలను వసూలు చేసుకొనే లైసెన్స్ హక్కు.
6. భక్కులు సమర్పించిన సన్నిధి ఫలాలు ప్రోగు చేసుకొనుటకు లైసెన్స్ హక్కు

సం/- యం.వి.సూర్యకళ
సింహాచలం దేవస్థానం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

# విజయభాను సంపాదకీయం

## ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన గంకల



కంచరపాలెం: కేంద్ర పర్యాటక సాంస్కృతిక మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి గంగపురం కిషన్ రెడ్డి విశాఖ నగరంలో వివాహ విషయమై విచ్చేసిన తరుణంలో జీవీఎంసీ 48వ వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అయనను శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విశాఖ పై కీలక వ్యాఖ్యలు చేశారు.గంకల మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుంచి కేంద్రమంత్రిగా తెలంగాణ నుంచి బీజేపీ సర్కారులో కేబినెట్ ర్యాంక్ పొందిన తొలి నేత కిషన్ రెడ్డి అని అన్నారు.ఈ సందర్భంగా గంకలను ఆయన అభినందించారు.

# పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వండి

**- జీవీఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



విశాఖపట్నం :(విజయభాను న్యూస్) : పారిశుధ్యానికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ .జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విశాఖ ఎయిర్ పోర్ట్, ఎన్ఏడి కొత్త రోడ్డు, స్మార్ట్ సిటీ నిధులతో అభివృద్ధి చేసిన విఎంఆర్డిఎ ఉడా పార్క్ ను సందర్శించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డిఆర్ఎం రైల్వే స్టేషన్ రహదారి సెంటర్ మీడియన్లలో, సిరిపురం జంక్షన్ నుండి యూనివర్శిటీ ప్రధాన గేటు వరకు ఉన్న రహదారి సెంటర్ మీడియన్లలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నాయని, రోడ్డు మార్జిన్లో ఇసుక అధికంగా కనిపిస్తున్నాయని ఆయా వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాటిని వెంటనే స్వీపింగ్ మిష న్ ద్వారా శుభ్ర పరచాలని ఆదేశించారు. నగరం అంతా పచ్చగా, పరిశుభ్రంగా ఉంచాలని అందుకు ప్రతి అధికారి కృషిచేయాలని నగర ప్రజలు కూడా బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయరాదని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు జివిఎంసి యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## వస్త్రములపై జిఎస్‌టి పెంపు ఉపసంహరించాలి

**- సిపిఎం డిమాండ్**

విశాఖపట్నం :(విజయభాను న్యూస్) : కేంద్ర బిజెపి ప్రభుత్వం బట్టలు పై జిఎస్‌టి 5%నుండి 12% పెంచటాన్ని సిపిఐ(ఎం) గ్రేటర్ విశాఖ నగర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. తక్షణం ఈ పెంపుదలను రద్దుచేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. "ఒకదేశం ఒకటే పన్ను " అని జిఎస్‌టి వల్ల ధరలు తగ్గుతాయాని చెప్పిన కేంద్రప్రభుత్వం గత 5సం॥లులో ఎన్నడు లేనంతగా ప్రతీ సరుకుపై అనేక రెట్లు ధరలుపెంచింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రజల ఒంటిపై గుడ్డకూడ ఉంచని పరిస్థితి తీసుకు వస్తుంది. జనవరి 1తేదీనుండి బట్టలు పై జిఎస్‌టి 5%నుండి 12% పెంచాలని నిర్ణయించింది. ఇప్పటికే కరొనాతో కుదేలైన వస్త్రపరిశ్రమపై ఈ పెరుగుదల తీవ్ర ప్రభవం చూపుతుంది. బట్టల ధరలు యిప్పటికే పెరిగాయి. ఈ అదనపు పెరుగుదల వల్ల బట్టలు దరలు విపరీతంగా పెరుగుతాయి. చిన్న, మధ్యతరహ వస్త్రపరిశ్రమలను ధ్వంసం చేయాలనే కుట్రతో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. యిప్పటికే ముడిసరుకుల ధరలు70%, విదేశీ జలరవణా చర్జీలు 500% పెరిగాయి. జిఎస్‌టి పెంపుతో వస్త్రపరిశ్రమలు, అపెరెల్ పార్క్‌ల్లో ఉండే వస్త్ర పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతింటాయి.

యిప్పటికే బిజెపి విధనల వల్ల వస్త్రపరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

పాతగాజువకలో వేంటనే ఫ్లైఓవర్ నిర్మించాలి.

గ్రేటర్ విశాఖ నగర పరిధిలో ట్రాఫిక్ నిరణకు సమగ్రవైన చర్యలు జివిఎంసి తీసుకోవాలని సిపిఐ(ఎం) గ్రేటర్ విశాఖ నగర కమిటీ మేయర్ కి విజ్ఞప్తి చేస్తున్నది. ఎన్ఎడి ఫ్లైఓవర్‌తో సరిపెట్టకుండా గాజువాక, హనుమంతువాక లో తక్షణం ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టాలని సిపిఐ(ఎం) కోరుచున్నది.

# కవి సమయం

## భూతల స్వర్గం

వీడోక్కడు- వాడోక్కడు
అతనోక్కడు - ఆమోక్కటి
అల్లాడోక్కడు ఈ పంచ భూతాలతో,
ఒక్కోక్కరించె ఆడించుచున్నాడు
అద్భుత లీలలు ఇంకోక్కడు వాడే;
ఆ, భగవంతుడోక్కడే.
ఏదో పోటు పొడ్సినట్లు ప్రొద్దునే
తయారవుతాడు సూర్యుడోక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ
తన చుట్టూ తాను తిరుగుతూ;
సూర్యుని చుట్టూ తిరుగుతుంది
పిచ్చి తల్లి భూమి ఒక్కటి
దీనికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ ...'వీడోక్కడు'
ఈ చల్లని రేయిలో - నులి వెచ్చని హాయిలే
అంటూ; రాత్రి అయ్యేసరికి సోగ్గాడులా
చక్కని చుక్కలతో రాసలీలలకై;
ఆకాశ పరుపుపై తయారౌతుంటాడు చంద్రుడోక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజు
వీడిలానే భూతలంపై జనులు-జనాభాన్ని
అధికం చేస్తున్నారు.
రాత్రంటూ, లేకుంటే-కాకుంటే;
జనాభా తగ్గుముఖమైయ్యేదేమో!
భూమిని-భూతల స్వర్గం ఎంతగానో చేశాడు
చేస్తునే ఉన్నాడు మనిషి
ఐనా! - కాని ఆ, భగవంతుడు అడ్డు తగులుతున్నాడు
ఆ, స్వర్గ సుఃఖం అనుభవించకుండానే
మధ్యంతరములోనే- ఆ, మనిషిని మాయ చేస్తున్నాడు
నన్ను మాయ చేస్తే- నా వారసులెందరో!
పుడుతునే ఉంటారు - నా ఉనికిని పురోగతిని చేస్తారు ...'వీడోక్కడు'
చంద్రుడున్న ఆకాశాన్నే అమావాస్య చీకటి చేస్తాడు
మనిషున్న భూమిని అమావాస్య చీకటి చేయడం
ఓ లెక్క!... ఆ, భగవంతునికి
వానగాడ్నో... గాలి గాడ్నో పంపించి
భూతల స్వర్గాన్ని - బుగ్గిపాటు చేస్తాడు
మా స్వర్గంకు మించే స్వర్గం ఇంక్కోకటి
ఉండకూడదని ఆ, భగవంతుడు మనిషై;
ఆడే తోళ్లు బొమ్మలాట
తన ఉనికిని- ఆపుకోలేకున్నాడు మనిషి
భూతల స్వర్గం చెయ్యకుండా ఉండేదుకై;
పగలు - రాత్రి
చావూ - పుట్టుకలు
మనిషై ఏర్పర్చాడు ఆ, భగవంతుడు ...'వీడోక్కక్కడు'

... కవితా రచన
యల్.సిద్ధు

# పంచాంగం

మాసం : కార్తీక; తిథి: చతుర్థశి సా.4.09; విశాఖ మ. 1.30; వ.సా.5.14 ల 6.43.

**శుక్రవారం 03-12-2021**

a **మేషం** : చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

# అయ్యప్ప చింతనతో... సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణువులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణువుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణ భక్తులు పెట్టుకునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.

# అరకు సంతలో ట్రాఫిక్ పాట్లు?



అరకులోయ (విజయభాను న్యూస్) : అరకు నియోజకవర్గ పరిధిలోగల దుమ్ముగూడెం మండలం అరకు సొంత బైబిల్ లో శుక్రవారం వారపు సంత ప్రధాన రహదారిపై జరుగుతుండడం వల్ల వహన చోదకులకు అత్యవసర ప్రయాణికులకు తప్పని పాటలు పడవలసి వస్తుందని పలువురు వాపోతున్నారు. అత్యవసర చికిత్స నిమిత్తం వెళ్లే రోగులు ఇబ్బందికి గురవుతున్నారని పలువురు వాపోతున్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల కాంగ్రెస్ ఇంఛార్జి గా జి.ఏ.నారాయణరావు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రముఖ జాతీయ పార్టీ కాంగ్రెస్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన కార్యదర్శి గా వ్యవరిస్తున్న నాకు ఉత్తరాంధ్ర జిల్లాల లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయమని మూడు జిల్లాల ఇంఛార్జి గా నియమించినట్లు జి ఏ నారాయణరావు తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు సాకే శైలజానాథ్ ఆదేశాలు జారీచేశారు అని నారాయణరావు తెలిపారు.తన మీద నమ్మకం తో ఇంతటి భాద్యతలు అప్పజెప్పిన శైలజానాథ్ కి, జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీకి నారాయణరావు ధన్యవాదాలు తెలిపారు.విస్తృత స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ విశేషంగా మెంబర్షిప్ డ్రైవ్ పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## దోమలు నివారణకు ఫాగింగ్

### సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ప్రజలు దోమలు బారిన పడకుండ చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. శుక్రవారం అచ్యుతాపురం పంచాయితీలో ఏషియన్ పెయింట్స్ సహాకారంతో అంబుజ సిమెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దోమలు నివారణ చర్యలో భాగంగా ఫాగింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమ్మాజీ, పి హెచ్ సి సిబ్బంది, ఫౌండేషన్ మొబలైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఉపరాష్ట్రపతి మనమరాలు వివాహ రిసప్షన్ కు ప్రముఖులు హాజరు



పరవాడ (విజయభాను న్యూస్) : విశాఖపట్నం వి కన్వెన్షన్ హాలులో భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మనుమరాలు నిహారిక వివాహ రిసిప్షన్ కార్యక్రమానికి లారస్ ల్యాబ్స్ వైస్ ప్రెసిడెంట్ చావా నర్సింహరావు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు సత్యవతిమ్మ, వై.సి.పి రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పైల శ్రీనివాసరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## పసిపిల్లల ఆరోగ్యంపె తల్లులు బాధ్యత వహించాలి

### - ప్రభుత్వ వైద్యాధికారిణి ఎస్.లలిత



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ప్రస్తుత సమాజంలో అనేక రకమైన ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి అని వాటి నుంచి రక్షణ కల్పించే విధంగా పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించే విధంగా తల్లులు పిల్లల పట్ల ఆరోగ్య శ్రద్ధ వహించాలని దేవరాపల్లి పీహెచ్సీ వైద్యాధికారిణి ఎస్. లలిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడి సెంటర్ లో విద్యను అభ్యసిస్తున్న పిల్లల ఆరోగ్యపరిస్థితిపై సున్నంగా పరిశీలించారు. పిల్లల భోజన విధానం వారికి అందిస్తున్న పోషకాహార మెనూను పరిశీలించారు. ఆరోగ్య లోపం కలిగినటువంటి పిల్లలను గుర్తించి వారికి మెరుగైన వైద్యం కోసం ఎంపికచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎస్.కె. ముంతాజ్ బేగం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వ సభా సమావేశంలో చర్చించిన అంశాలు ప్రజలకు చెప్పాలి

### - దారెల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి



ముంచంగిపుట్టు (విజయభాను న్యూస్) : మండలంలో నిన్న జరిగిన మండల సర్వ సభా సమావేశంలో చర్చించిన అంశాలు ఏదైతే ఉందో ప్రజాలకు భహిరంగగా తెలియజేయాలని దారల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యలు చర్చించే సర్వ సభా సమావేశం ఇష్ట రాజ్యంగా సమావేశంగా జరిగిందనీ గురువారం జరిగిన సర్వ సభా సమావేశంలో ఏ సమస్యలపై చర్చించారో ప్రజలకూ సమాధానం చెప్పాలనీ సర్వ సభా సమావేశంలో ఉండే గౌరవ సర్పంచ్ లకు,ఎంపిటిసి లకు చర్చించిన అంశాలపై తీసుకున్న నిర్ణయలపై నోట్ ఇవ్వాలని గత ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి కై చేసిన నిధుల కోసం సోషల్ ఆడిట్ జరగాలి ఎంత మంది రైతులకు విత్తనాలు ఎరువులు ఇచేరో సమాధానం చెప్పాలి గిరిజన మత్స్యకారులకు ఎంత మంది రైతులకు వల్లలు, బోట్లు, లైసెన్స్ ఇచ్చేరో చెప్పాలి ఎంత మంది పివిటీజీ కులస్తులకు కోళ్లు, మేకలు గొర్రెలు పంపిణీ చేశారో చెప్పాలి,48 జి.పి.హైస్కూలలో బిల్డింగ్గులు లేవు దీనికోసం ప్రభుత్వ అధికారులు సమాధానం చెప్పాలి బాత్ రూమ్ లు ఎన్ని పూర్తి అయ్యింది ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి వాటికి సమాధానం చెప్పాలి పెండింగ్ లో ఉన్న రైతు భరోసా, సచివాలయ, అంగన్వాడి, డి,అర్ డిపో కేంద్రలు ఎప్పుడూ పూర్తి చేస్తారో చెప్పాలని సమావేశంలో ఏ సమస్యలపై చర్చించరో మండల పరిషత్ నిధులు సుమారుగా 96లక్షలు ఉన్నాయని వాటి ఖర్చుకు ఎలా ప్రణాళిక సిద్ధం చేశారో ప్రజలకు చెప్పాలనీ మండలంలో 14వేల కుటుంబాలు 47 వేల పై చిలుకు జనాభా అభివృద్ధికి ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నారొ ప్రజలకూ సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు ఉందనీ ప్రజా సమస్యలు చర్చించే సర్వ సభా సమావేశంలో ఇష్టా రాజ్య సమావేశంగా మారితే సహించేది లేదని ముంచంగిపుట్టు ప్రభుత్వ హస్పిటల్ లో పూర్తి స్థాయిలో సిబ్బంది నియమించాలనీ ఈ సంధర్భంగా దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి డిమాండ్ చేశారు.

## బగ్మారువలస గ్రామంలో చిల్లంగి అని అనుమానంతో ఇద్దరును చంపిన వారిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన పోలీసు అధికారులు

అనంతగిరి (విజయభాను, న్యూస్) : అనం తగిరి మండలం, టోకూరు పంచాయతీ, భగ్మారువలస గ్రామానికి చెందిన ఇద్దరు తండ్రి కొడుకులు అయిన గోల్లోరీ డోబు తండ్రి (లేటు) దొన్ను, మరియు గొల్లోరి సుబ్బారావు తండ్రి డొబు, అను వారిని చెడుపు చిల్లంగి ఉందనే అనుమానంతో, టోకురు, పంచాయతీ భగ్మారు వలస, నిషానిగుడా, ముప్వంవలస గ్రామాలకు చెందిన1). సమర్ధి పొట్టి , తండ్రి పొత్తి,2) కిలో శంకర్రావు, మోసియ 3). కిల్లో భగవాన్, తండ్రి గురు, 4).సమర్థి అప్పలనాయుడు తండ్రి గాసి, 5). కిల్లో ప్రసాద్ , లైకొన్ ,తండ్రి ధర్మ, 6). కిల్లో మొసియ తండ్రి గురు (గ్రామ సర్పంచ్) 7). కిల్లో భగవన్ , తండ్రి (లేట్) కోమటి, 8).కిలో కరణ్ తండ్రి మోసియా 9). కిలో కుమార్ తండ్రి అర్జున్, 10).కిలో నాయుడు, తండ్రిఅర్జున్, 11). బాడం.నందు (లేటు) మోసీయ అనువార్లు కలిసి, చెడుపు, చిల్లంగి అనే అనుమానంతో ఇద్దరు తండ్రి కొడుకులను కత్తులు, పొడిచి, కర్రలతో మరియు హెల్మెట్ తో కొట్టి చంపిన వారిని అరకు సిఐ, మరియు అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్,కె, రాము, వారి సిబ్బంది సహాయంతో పట్టుకొని, ఈనెల 16వతేదీన అరెస్టు చేసి విశాఖపట్నం సెంట్రల్ జైలుకి పంపించినారు.

# మంత్రి అవంతి కి వినతిపత్రం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : శ్రీ వివేకానంద వృద్దజనగోకుల సేవా ఆశ్రమము తాలూకా భూమి స్వాధీనం విషయమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తముశెట్టి శ్రీనివాస రావుని ఆశ్రమము నిర్వాహకులు మరియు భక్తులు కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రి వెంటనే స్పందించి విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు భీమునిపట్నం తాసీల్దార్ తో మాట్లాడి ఆశ్రమము స్వాధీనములో ఉన్న భూమిని వదిలిపెట్టి మిగతా భూమిని రెవిన్యూ అధికారులును స్వాధీనం చేసుకోమన్నారు సదరు విషయమై ఆశ్రమము నిర్వాహకులు మరియు భక్తులు హర్షము వ్యక్తము చేశారు.

ఆశ్రమము స్వాధీనం లో ఉన్న భూమికి అవసరమైన హక్కు పత్రాలను ఆర్డీవో మరియు తాసీల్దార్ లకు కల్పించాలని మంత్రి అధికారులు ను ఆదేశించారు. ఆశ్రమంలో జరుగుతున్న ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్రమములను ఆశ్రమ నిర్వాహికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నిర్వాహకులును అభినందించారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు సింగనబంధ సర్పంచ్ గాడు వెంకటనారాయణ శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు వైఎస్సార్ సీపీ నాయకులు నీలాపు సూర్యనారాయణ, కోరాడ.శంకరరావు మరియు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా డిసిసిబి చైర్మన్ నెక్కల నాయుడు బాబుకుమార్తె వివాహం అతిరథ మహారధులు హాజరు



పరవాడ(విజయబాను న్యూస్) : విశాఖపట్నం ఎయు కన్వెన్షన్ హాల్ లో వెలమ కార్పొరేషన్ చైర్మన్ మరియు విజయనగరం డిసిసిబిచైర్మన్ నెక్కల నాయుడు బాబు కుమార్తె వివాహానికి పలువురు ప్రముఖలు హజరై వదువరులును దీవించారు.

ఈ కార్యక్రమంలో....

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు ధర్మాన కృష్ణ దాస్, రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, చొక్కాకుల వెంకటరావు తథితర్లు పాల్గోన్నారు.

## రైతుల వద్దకు అధికారులు వస్తారన్న ఎమ్మెల్యే గణేష్

### ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం విపరీతమైన ప్రధాని ఇస్తోందన్న ఆర్డిఓ



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) (విజయభాను న్యూస్) : రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభించిన నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతులకు పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని రైతు పక్షపాత ప్రభుత్వం వైసీపీ అని అన్నారు. నర్సీపట్నం ఆర్డీవో గోవిందరావు మాట్లాడుతూ...

రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఈ పదకం తోడ్పడుతుందని, దీన్ని రైతులు వినియోగించు కోవాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు నేను చేపట్టిన పదవి రైతులకు ఉపయోగపడడం ఆయన ఆనందంగా ఉందన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రం ద్వారా రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేయడం ఆనందదాయకమని అన్నారు, నర్సీపట్నం సుర్ల రాజేశ్వరి దంపతులు, ఏడి మోహన్ రావు,ఏఓ అప్పారావు, వెలుగు ఏసి రమణ, ఏపీ యం శివప్రసాద్,మిల్లర్ శెట్టి గీత, పలువురు సర్పంచులు, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అన్నంరెడ్డి పైలా



పరవాడ (విజయభాను న్యూస్) : విశాఖపట్నం ఎయి ర్పోర్ట్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

## విశాఖ స్మార్ట్ సిటీ వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సభ్యుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలను విశాఖ స్మార్ట్ సిటీ వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహిస్తోంది. నగరంలోని ఉషోదయ జంక్షన్ సమీపంలో గల హెడెన్ స్పోర్ట్స్ స్పెషల్ స్కూల్ ప్రాంగణంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించింది. అసోసియేషన్ నేతలు, సభ్యులు దివ్యాంగుల పిల్లల మధ్య క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం పాఠశాలల్లోని విద్యార్థులకు మిఠాయిలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశాఖ స్మార్ట్ సిటీ వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నేత దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నిత్యం పని వత్తిడిలో ఉండే వీడియో జర్నలిస్టులందరం ఈ తరహా వేడుకల్లో పాల్గొనడం మరువలేమని అన్నారు. విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తమ అసోసియేషన్ తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు. హెడెన్ స్పోర్ట్స్ స్పెషల్ స్కూల్ నిర్వాహకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ విద్యార్థుల మధ్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం పట్ల హర్షం వెలిబుచ్చారు. తమ పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని కోరారు. లేదా గతంలో నిర్వహించిన స్థలములో పాఠశాల నిర్వహణకు అధికారులు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వేడుకల్లో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వై ఆర్ ఎస్ ఎస్ కుమార్, కార్యదర్శి సత్య ప్రసాద్, ఈ. గణేశ్వరరావు, సాయి, నాని, పెందుర్తి సూరిబాబు, సాదిక్, రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎసిబి డిఎస్పీ లక్ష్మణమూర్తి



అనకాపల్లి, విజయభాను న్యూస్ : విశాఖ జిల్లా అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కొండపల్లి లక్ష్మణమూర్తి శుక్రవారం అనకాపల్లిలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు.స్థానిక గవరపాలెం లోని పీలా వెంకట జగ్గారావు ఇంటి వద్ద తన మిత్రుడు, డాక్టర్ బుద్ధ శ్రీనివాసరావు కుమారుడు హేమంత్ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశ్వీరదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వార్డు 81వ వార్డ్ కార్పోరేటర్ పీలా లక్ష్మి సౌజన్య వైసిపి నాయకులు పీలా రాంబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ కొణతాల జగన్ ఇతర ప్రముఖులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నర్సీపట్నం సుందరీకరణ కు ప్రాధాన్యత ఇవ్వాలి ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే గణేష్ ద్వారా మరోసారి విన్నపం

### చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) (విజయభాను న్యూస్) : మున్సిపాలిటీలకు కూడా మహర్దశ కల్పించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ద్వారా ముఖ్యమంత్రికి మరొకసారి తన విన్నపాన్ని తెలియజేస్తానని ఆమె అన్నారు. ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని విశాఖపట్నంలో కలిసి సాదరంగా స్వాగతం చెప్పి శుభాకాంక్షలు తెలిపామన్నారు. అమరావతి నుండి ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఆర్డిఓ గోవిందరావు ద్వారా వచ్చిన ఆహ్వానం మేరకు విశాఖపట్నం వెళ్లడం జరిగింది అన్నారు. విశాఖపట్నంతో పాటు నర్సీపట్నం మున్సిపాలిటీ కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారు. నర్సీపట్నం సుందరీకరణకు ప్రాధాన్యత ఇస్తారనే నమ్మకం ఉందని ఆమె విలేకరులకు తెలిపారు.

## ఐపీఓకు ముందే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి మెట్రో సమీకరణ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తాము ఐపీఓకు ముందుగా యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి 410 కోట్ల రూపాయలను సమీకరించినట్లు మెట్రో ప్రతినిధులు తెలిపారు. ఫుట్వేర్ బ్రాండ్ మెట్రో బ్రాండ్స్ లిమిటెడ్ మొత్తంమ్మీద 82.05 లక్షల ఈక్విటీ షేర్లను యాంకర్ ఇన్వెస్టర్లకు ఒక్కో షేర్ రూ. 500ల ధరలో విక్రయించిందన్నారు. తద్వారా 410.25 కోట్ల రూపాయలను సమీకరించిందని బీఎస్ఈ సర్క్యులర్లో వెల్లడించిందన్నారు.

## భారత డైనమిక్స్ లిమిటెడ్ ను సందర్శించిన సెయింట్ ఆన్స్ విద్యార్థినులు




గాజువాక (విజయభాను న్యూస్) : విశాఖపట్నం లోని భారత డైనమిక్స్ లిమిటెడ్ లో తయారవుతున్న వివిధ యుద్ధ పరికరాలను, క్షిపణులను సెయింట్ ఆన్స్ కళాశాల విద్యను , అధ్యాపకులు సందర్శించారు. " అజాది కా అమృత మహోత్సవ్ " లో భాగంగా బి. డి.ఎల్ ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ యాత్ర వల్ల భారత సైనిక బలం తెలిసిందని , మీ మిసైల్స్ గురించి మంచి అవగాహన కలిగిందని జాతీయ సేవా పథకం సీనియర్ అధికారిని వై. అనసూయాదేవి అన్నారు. విద్యార్థులతో ఇటు వంటి పర్యటనలు చేయించడం వల్ల వారి వాస్తవిక దృష్టి పెరుగుతుందని , సృజనాత్మక శక్తి రెట్టింపవుతందని అన్నారు. ఈ యాత్రలో అనసూయ దేవి తో పాటు రోజ, శాంతి విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ బృందాన్ని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అభినందించారు. బారత ప్రదాని నరేంద్ర మోడీ చెప్పిన స్వదేశీ, 'ఆత్మ నిర్బర్ భారత్ " వంటి పథకాలకు ఇటు వంటి సంస్థ ఉదాహరణ అని అన్నారు.

## డ్రైనేజ సమస్యల పరిష్కారానికే ఎల్లప్పుడూ కృషి

### 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనువాస్



పరవాడ (విజయభాను న్యూస్) : జివిఎమ్‌సి 79వ వార్డు పరిధిలో గల దేశపాత్రునిపాలెం, సాయి నగర్ కాలనీ తదితర ఏరియాలలో మురుగు కాలువలలో పూడికలను 20 మిషన్ తో తీయించే కార్యక్రమమును కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ దగ్గరుండి పర్యవేక్షించారు .ఎన్నో సంవత్సరాలుగా కాలువల పూడికలు తీయలేదని దానివల్ల ఎక్కడ మురికి నీరు అక్కడ నిల్వ ఉండి పోతుంది అని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనువాస్ మురుగు కాలువల్లో గలపూడిక తీయించి సమస్యను పరిష్కరించారు.ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఈ నెల 31లోపు ఆస్తిపన్నులు చెల్లించాలి

భీమునిపట్నం : భీమిలి జీ వి ఎం సి పరిధిలో గల ఆస్తిపన్ను చెల్లింపు దారులకు 2021-22 సంవత్సరం నకు రెండవ సంవత్సరం నకు సంబంధించి చెల్లించవలసిన బకాయిలు ఈ నెల 31లోపు చెల్లించాలనీ భీమిలి జోనల్ కమీషనర్ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్నులు, కొళాయిల పన్నులు గడువు తేదీ లోపు కట్టాలని అన్నారు.

## రజకులను ఎస్సి కులం లో చేర్చాలని ముఖ్య మంత్రి జగన్ కు వినతి



ములగాడ : ఆర్థికంగా రాజకీయంగా, విద్యాపరంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నా రజక కులాన్ని ఎస్సి కులం లో చేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి 58 వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం విశాఖ విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి ఆంధ్రప్రదేశ్ రజకులను ఎస్సి జాబితా లో చేర్చాలని 70 సంవత్సరాలు నుండి రజకులు ఎస్సీ రిజర్వేషన్ కోసం పోరాడుతున్నారని తెలియజేశారు. దేశములో 18రాష్ట్రాలు,5 కేంద్ర పాలిత ప్రాంతాలలో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని ఆంధ్రప్రదేశ్ లో కూడా ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు. ఈ విషయం మీద అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, రాష్ట్రము లో ఉన్న 20 లక్షల రజకులకు న్యాయం చెయ్యాలని ముఖ్య మంత్రికు వినతిపత్రం ఇవ్వడమై నది లావణ్య తెలియజేశారు.

## శ్రీ వివేకానంద వృద్ధ జనాగోకుల ఆశ్రమంను స్వాధీనపరుచు కోవడం తగదు

### భీమిలి జెడ్పీటీసి గాడు వెంకటప్పడు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి మండలం బొడమెట్టపాలెం గ్రామ పంచాయితీ పరిధి సర్వే నెంబర్ 2/1 లో శ్రీ వివేకానంద వృద్ధజనాగోకుల సేవాశ్రమమును రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవడం హిందువులు మనోభావాలు దెబ్బ తీయడమేనని భీమిలి జెడ్పీటీసి గాడు వెంకటప్పడు ఆశ్రమం భక్తులు తెలిపారు. ప్రాంగణములో వృద్ధాశ్రమము, వికలాంగులు సంరక్షణ తో పాటు అనేక ఆధ్యాత్మిక సేవాకార్యక్రమాలు చేపడుతున్నారని ,ఇటువంటి ఆశ్రమమును రెవిన్యూఅధికారులు స్వాధీనం చేసుకోవడము హిందువులు మనోభావాలు దెబ్బతీయడమేననీ అన్నారు.ఈ విషయంమును స్థానిక మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లి ఆశ్రమం సంరక్షణ ను కాపాడుకుంటామని ఆశ్రమము భక్తులు కోరారు. ఈ కార్యక్రమం లో లక్ష్మీపురం అయ్యప్ప సేవాపీఠం ధర్మకర్త గాడు తాతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 19న ఉచిత హోమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక చిన్నబజారు, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19న ఉదయం 9.30 కు. 46వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరగనున్నట్లు కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో అన్నిరకాల వయసుల వారికి, అన్ని వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితముగా హోమియో మందులు, అనుభవజ్ఞులైన వైద్యులచే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం కోవిడ్ 19, నిబంధనల ప్రకారం జరుపబడునని, ప్రతి ఒక్కరూ విధిగా మాస్క్ ధరించి రావలెనని ఆయన తెలిపారు.సస

ఈ నెల 31లోపు ఆస్తిపన్నులు చెల్లించాలి

## 21న ఏ.కొత్తపల్లిలో వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ

### - సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

### - వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు బూరె బాబురావు



దేవరాపల్లి,( విజయభాను న్యూస్ ) : ఈ నెల 21న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 49వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు బూరె బాబురావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మదర్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహణ, నూతన గ్రామ సచివాలయ భవనం ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి ఎంపీ బిశెట్టి సత్యవతి, దేవరాపల్లి కె.కోటపాడు, చీడికాడ, మాడుగుల మండలాల ఎంపీపీలు, కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, రెడ్డి జగన్మోహన్, కురచా జయమ్మ నారాయణ మూర్తి, వేమవరపు పెదబాబు,జెడ్పీటీసీలు కర్రి సత్యం, ఈర్లే అనురాధ, లాలం శారదా లక్ష్మి జానకిరామ్, కిముడు రమణమ్మ లతో పాటు నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు ఎంపీటీసీలు, కోపరేటివ్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాబురావు కోరారు.

## వనదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హోమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కోట.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ, చిట్టెం.వాసు, చిట్టెం.నగేష్ మరియు వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో ఎం.కె.టి.వి.కె .ప్రసాద్ అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొ న్నారు. వేద పండితుల వేద ఆశీర్వా దములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

# ప్రభుత్వ హాస్టల్స్ లో అసౌకర్యాలు..!

### - నిర్వాహకులకు ఐదు నెలలుగా అందని బిల్లులు - అప్పులు ఊబిలో నిర్వాహకులు






దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలోని అటు హాస్టల్స్ లోని భోజన నిర్వాహకులు తమ పుస్తెలతాడు లను తాకట్టు పెట్టి మధ్యాహ్న భోజనాలు నిర్వహించాల్సి వస్తుందని సిపిఎం నాయకులు వాపోయారు. హస్టల్స్ లోను స్కూల్స్ లోను బోజన సౌకర్యాలు కల్పిస్తున్న నిర్వహకులుకు ఐదునెలలుగా బిల్లులు అందక అప్పులు ఊబిలో కొట్టిమిట్టులాడుతున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, జిల్లా ఉపాధ్యాక్షులు సిహెచ్. రాజు పేర్కొన్నారు. శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నానం బోజన కార్మికులకు ఐదునెలలుగా పెండింగ్ బిల్లులు, చెల్లించకపోగ జిల్లాలోని హస్టల్స్ లో బోజన సౌకర్యంలో అసౌకర్యంతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈసంవత్సరం పాఠశాలలు ప్రారంభంనుండి దాదాపుగా ఐదు నెలలు నుండి, బిల్లులు చెల్లించక పోవడంతో నిర్వహకులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పిల్లలను ప్రభుత్వం మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెట్టి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హస్టల్స్ లోను పాఠశాలులోను ఎంతో ప్రతిష్టాత్మకంగా పిల్లలకు నాణ్యమైన బోజనాలను అమలు చేయాలని బారి మార్పులు చేసింది. అవి వారానికి ఇలా ఉన్నాయి. 1)సోమవారం అన్నంకూర పప్పు సారు గుడ్డు కూర వేరుశనగ చిక్కి 1)మంగళవారం పులిహోర టమోటా పప్పు ఉడికించిన గుడ్డు 3)బుధవారం కూరగాయలు అన్నం కుర్మా ఉడికించిన గుడ్డు వేరుశనగ చిక్కి 4)గురువారం కిచిడి టమోటా పచ్చడి ఉడికించిన గుడ్డు 5)శుక్రవారం అన్నం ఆకుకూరపప్పు ఉడికించిన గుడ్డు వేరుశనగ చిక్కి 6)శనివారం అన్నంసాంబారు తీపిపొంగలి పెడుతున్నారని తెలిపారు. ఇందులో రోజు ప్రభుత్వం నుండి గుడ్లు, బియ్యం, వేరుశనగ చిక్కి, ప్రభుత్వం నుండి ఇస్తున్న కూరగాయలు, కట్టెలు, చింతపండు, నూనె పప్పులు ఉప్పుకారంతో సహ అన్నిరకాలు సరుకులు నిర్వాహకులు పెడుతున్నారని అన్నారు. ఐదునెలలుగా వీరికి నెల నెల ఇచ్చే రూ.1000 జీతంతో పాటు మిగిలిన సరుకులకు లక్షలాది రూపాయలు బిల్లులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. కిరాణా దుకణాలు, వద్ద ప్రవేటు వడ్డీ వ్యపారులు వద్ద అప్పులు తెచ్చి తీర్చలేక మద్యాహ్నం బోజన కార్మికులు పుస్తులుతాడులు తాకాట్టు పెట్టు కోవలసిన దుస్థితి ఎర్పడిందని తెలిపారు. దింతో పాటు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్ కాస్తూరిబా పాఠశాలలు ప్రభుత్వ హస్టల్స్ లో మెనూ అమలుకు నిర్వాహకులు మల్లగుల్లాలుపడుతూ నాణ్యమైన బోజనం అందించలేక పోతున్నారని తెలిపారు. గుడ్లు, పాలు, కాయగూరలు, పల్లు, చికెన్, స్నాక్స్ వంటివి సప్లాయి చేసే చిన్న చిన్న కాంట్రాక్టర్లుకు బిల్లులు నెలలు తరబడి సక్రమంగా ప్రభుత్వం ఇవ్వక పోవడంతో హస్టల్స్ కు మెటీరియల్ సప్లాయి చేయలేక పోతున్నారని తెలిపారు. దింతో హస్టల్స్ లో నిర్వాహకులు, స్కూల్స్ ప్రధాన ఉపాద్యాయులు తల్లిదండ్రుల మీటింగులు పెట్టి కాయగూరలకు, ప్రతినెల పిల్లలు ఎంతో కొంత డబ్బులు ఇవ్వాలని కోరుతున్నారని తెలిపారు. ఇటువంటి దుస్తుతికి ప్రభుత్వ హస్టల్స్ దిగజారిపోతున్నాయని తెలిపారు. దింతోపాటు ప్రభుత్వ హస్టల్స్ లో ఇప్పటివరకు కాస్మటిక్ చార్జీలు, దుప్పట్లు, బట్టలు అలాగే మొదలగు సామాగ్రిని అందివ్వలెకపోయిందని తెలిపారు. పాఠశాలలు అబివృద్ధి పేరుతో ప్రభుత్వం పాఠశాలలు హస్టల్స్ స్కూలుకు నాడు-నేడు పేరు చెప్పి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టిన ప్రభుత్వం పేద విద్యార్థులకు సరియైన బోజన సౌకర్యం కల్పించడంలో పూర్తిగా విఫలమైందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మద్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని హస్టల్స్ కు మేటిరియల్ సప్లాయి చేస్తున్న చిన్న చిన్న కాంట్రాక్టర్లుకు వెంటనే బిల్లులు చెల్లించి విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారు డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వం విధానాలను ఖండిస్తున్నాం

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వం విధానాలను ఖండిస్తున్నామనీ కాంగ్రెస్ కార్మిక సంఘం అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ జె.వి కైలాష్ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర ప్రభుత్వం చుక్కలు చూపిస్తున్న దనీ చెప్పారు. సుమారు 36 మంది ప్రాణాలు త్యాగాలతో నిర్మించుకున్న స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తారా అనీ ప్రశ్నించారు. కార్మికులను ఇబ్బందులు పెట్టాలని చూసి న ఏ ప్రభుత్వం కూడా నిలబడలేదని, కార్మిక లోకం వ్యతిరేకతకు కేంద్ర ప్రభుత్వం గురికావద్దని తెలిపారు. అంతేకాకుండా సింగరేణి బొగ్గు గనుల్లో పని చేసుకున్న కార్మికులను పని చేసుకొని కొండా సింగరేణి కంపెనీలను కూడా ప్రైవేటీకరణ చేస్తామనటం అన్యాయమనీ, ఇప్పటికే కరెంటు, గ్యాస్ లపై విపరీతమైన ధరలు పెంచటం చాలా బాధాకరమని...

మధ్యతరగతి ప్రజలు ఎలా బతకాలనీ, ప్రజలను ఇబ్బందులు పెడుతున్న విధానాలను పునరాలోచన చేసుకొని, ఉపసంహరణ చేసుకోవాలని డిమాండ్ చేశారు.




# మేలైన వంటకానికి మెళకువలు

- వీలైనంత వరకు వంటకాల్లో ఉప్పు తగ్గించాలి. వేపుళ్ల జోలికి వెళ్లకపోవడం మేలు. తప్పదనుకుంటే నాన్‌స్టిక్ ప్యాన్‌లో తక్కువ నూనెలో పదార్థాలను వేయించవచ్చు.
- శాఖాహారమే ఉత్తమమని గ్రహించాలి. పప్పులు, సోయాబీన్సు, పాలు, పాల పదార్థాల ద్వారా మనకు కావాల్సిన ప్రొటీన్లు పొందవచ్చు. మాంసమే తినాల్సిన అవసరం లేదు. మాంసాహారంలో చేపలు ఉత్తమం.
- వంటకాల్లో వీలైనంత వరకు కొవ్వు పదార్థాలు లేకుండా చూడాలి. మీగడ, వెన్న, నెయ్యి, కొవ్వుతో కూడిన మాంసం తగ్గించాలి. నేతిలో, నూనెలో వేయించిన లేదా చేసిన కూరలు, మాంసం కూరలపై చమురును జాగ్రత్తగా తొలగించాలి. వేపుళ్లను బ్లాటింగ్ లేదా టిష్యూ పేపరులో చుట్టి వత్తితీయాలి.
- మీగడ తీసిన, వెన్న శాతం తక్కువగా ఉండే పాలను మాత్రమే పెద్దవారికి, వృద్ధులకు తాగనివ్వాలి.
- పొట్టు తీసిన, మెత్తన పిండి కంటే పొట్టుతో ఉన్న గోధుమ పిండి ఉత్తమమయింది.
- నూనెలో, నెయ్యిలో వేయించిన పరోటాల కంటే ఓవెన్‌ఓలో లేదా కాల్చిన పుల్కాలు ఆరోగ్యమైనవి.
- పెసరట్లు చేసేటప్పుడు పప్పు నుంచి పొట్టు పూర్తిగా తీయకూడదు. కొంత పీచు పదార్థం ఉండాలి.
- ఉడకబెట్టిన గుడ్ల నుంచి సొన తీసేసి కూరలు వండాలి.
- ఆవిరిలో వండే ఇడ్లీలు, అదే పిండితో నూనెలో వేయించే గారలె కంటే ఆరోగ్యకరమైనవి.
- పూరీలు, పకోడీలు, చేగోడీలు వంటివాటిని నూనెలో వేసిన తర్వాత ఆ నూనెను తిరిగి వాడకూడదు.
- అన్నం వార్చకుండా అత్తెసరు వండితే మంచిది.
- బెల్లం, పంచదార, నెయ్యి వాడకం తగ్గించాలి.
- ఆహారంలో సలాడ్లు, పండ్లు, మొలకెత్తిన గింజలు విరివిగా తీసుకోవాలి.

# పుల్లటి పెరుగుతో తందూరి చికెన్ విత్ సాస్



**కావలసిన పదార్థాలు:**

*కొవ్వు తక్కువగా ఉండే చికెన్.. 1 కేజీ, వెల్లుల్లి రేకలు.. ఆరు, అల్లం.. తగినంత, పుల్లటి పెరుగు.. పావు కేజీ, నూనె.. 125 గ్రాములు, పసుపు.. చిటికెడు, ఉప్పు.. సరిపడా, మిఠాయిరంగు.. తగినంత*

**తయారీ విధానం:**

*ఒక కోడి మొత్తం తీసుకుని ముందుగా శుభ్రం చేసుకోవాలి. పైన చర్మం అంతా తీసివేసి చాకుతో బాగా గాట్లు పెట్టి పెద్ద ముక్కలుగా కోయాలి. తరువాత అల్లం, వెల్లుల్లిలను ముద్ద చేసుకోవాలి. ఉప్పు, పసుపు, మిఠాయి రంగు కలిపి కోడి ముక్కలకు పట్టించాలి. అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను కూడా వాటికి పట్టించి, పుల్లటి పెరుగును కూడా కలిపి అరగంటసేపు నానబెట్టాలి.*

*మసాలా, పెరుగు మిశ్రమాలు ముక్కలకు బాగా పట్టిన తరువాత వాటిని తీసి నీటిని పిండేసి పక్కనుంచాలి. పొయ్యిమీద మూకుడు పెట్టి బాగా కాగిన తరువాత అందులో నూనెపోయాలి. నూనె కాగిన తరువాత మాంసం ముక్కలు ఒక్కోటి వేసి ఎర్రగా అయ్యేంతదాకా వేయించి తీసేయాలి. ముక్కలు వేగుతుండగా కాస్తంత మిఠాయిరంగు కలిపితే కంటికి ఇంపుగా ఉంటాయి. అంతే ఎర్రగా ఘుమఘుమలాడే తందూరి చికెన్ తయార్. ఈ తందూరి చికెన్‌ను అలాగే అయినా, ఏదేని సాస్‌తో లేదా రోటీలతో కలిపి తింటే భలే రుచిగా ఉంటుంది.*

# గాలి కాలుష్యంతో తస్మాత్ జాగ్రత్త!

ఆధునిక జీవన యుగంలో జనాభా పెరుగుతున్న కొద్దీ కాలుష్యం కూడా భారీగా పెరిగిపోతుంది. గాలితోపాటు నీరు కలుషిత కావడంతో పాటు భూమి సైతం వేడెక్కిపోతుంది. ముఖ్యంగా నగరాల్లో కాలుష్య ప్రభావం అంతా ఇంతా కాదు. అందుకే నగరవాసులు గాలి కాలుష్యంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గాలి కాలుష్యంతో మెదడుకు దెబ్బేనని తాజాగా నిర్వహించిన అధ్యయనంలో తేలింది. ముఖ్యంగా గాలి కాలుష్యంతో మెదడుకు సంబంధిత వ్యాధులు, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి సమస్యలు ఉత్పన్నమ వుతున్నాయి. ఎలుకలపై నిర్వహించిన టెస్టుల్లో కలుషితమైన గాలిని పీల్చ డంలో శారీరకంగా కొన్ని మార్పులు చోటుచేసుకోవడంతోపాటు, మెదడు సంబంధించిన నెగటివ్ ఫలితాలు వచ్చాయని ఓహియో స్టేట్ యూనివర్శిటీ స్టడీలో తేలింది. గాలి కాలుష్యంతో గుండె, ఊపిరితిత్తులకు ప్రమాదమని ఇంతకుముందు నిర్వహించిన సర్వేలో తేలగా, మొట్టమెదటిసారిగా గాలి కాలుష్యంతో మెదడుకు సంబంథిత వ్యాధులు సోకుతాయని తేలిందని ఓహియో స్టేట్ యూనివర్శిటీ స్టూడెంట్ లారా ఫాకెన్ తెలిపారు.

# వెంట్రుకలు ఎందుకు తెల్లబడతాయి?

అమ్మానాన్నల జుట్టూ, మన జుట్టూ నల్లగా, ఒత్తుగా, నిగనిగలాడుతూ ఉంటాయి. కాని నాయనమ్మ, అమ్మ మ్మలు, తాతయ్యల జుట్టు మాత్రం తెల్లగా మెరిసి పోతూ ఉంటుంది. పిల్లలకు మాత్రం నల్లగా ఉండి, ముసలివాళ్లకు మాత్రం జుట్టు తెల్లగా ఉండేందుకు కారణమేంటో తెలుసా. మన వెంట్రుకలు నల్లగా, ఆకర్ష ణీయంగా కనిపించేందుకు ఆయా వ్యక్తుల శరీరంలోని మెలనోసైట్ల కణాలు సహాయం చేస్తుంటాయి. వయసు పెరిగేకొద్దీ ఈ కణాల పని సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. తద్వారా ఫోలికల్స్ నుండి బయటికి వచ్చే వెంట్రుకలకు తక్కువ మోతాదులో సంబంధించిన రసాయనాన్ని అందజేస్తుంది. కాబట్టి వెంట్రుకలు నల్లగా కాకుండా గోధుమరంగులో వస్తాయి. క్రమేణా మెలనోసైట్ల పని పూర్తిగా తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో వెంట్రుకలు వాటి సహజసిద్ధమైన ప్రొటీన్ రంగులకి అంటే తెలుపు రంగులకి వస్తాయి.

# జుత్తు ఊడిపోతోందా??!



జుత్తు అందాన్ని రెట్టింపు చేస్తుంది అన్న విషయాన్ని అందరూ అంగీకరిస్తారు. అందమైన జుత్తును సొంతం చేసుకోవాలని రకరకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. జుత్తుని ఎంత జాగ్రత్తగా చూసుకున్నా, ఎంత పోషణ చేసినా ఊడిపోవడం అన్నది తరచూ జరుగుతూనే వుంటుంది.అలా ఊడిపోకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటిస్తే సరి. వీటివల్ల ఒత్తుగా కూడా పెరుగు తుంది.

ఉసిరికాయలను ముక్క లుగా చేసి బాగా ఎండబెట్టాలి. ఎండిన ఈ ముక్కలను కొబ్బరి నూనెలో వేసి వేడి చేసి ఒక రాత్రంతా ఉసిరి ముక్కలను నూనెలో ఉంచి, మరుసటి రోజు వాటిని తీసేసి ఆ నూనెను తలకు అప్లయి చేసుకోవాలి. ఈ నూనెను కొన్ని రోజుల పాటు వాడితే జుత్తు ఊడిపోవడం తగ్గుతుంది. అలాగే బలంగా పొడువుగా పెరుగుతుంది.

ఉసిరికాయలను మెత్తగా చేసుకుని కొద్దిగా రసం పిండి దానికి సమానంగా నిమ్మరసం జత చేసి ఈ మిశ్రమాన్ని షాంపూతో పాటు తలకి అప్లయ్ చేయాలి. తరువాత కొద్ది సేపుఆగి తలస్నానం చేయాలి. ఈ విధంగా కొన్ని వారాలు చేస్తే మంచి ఫలితాన్ని పొందవచ్చు.

ప్రతిరోజూ కొబ్బరినూనెలో కొద్దిగా నిమ్మరసం కలిపి జుత్తుకు అప్లయ్ చేయాలి. దీని వలన మంచి నిగారింపు వస్తుంది. ఊడటం తగ్గుతుంది.

కొత్తిమీర రసాన్ని తలకు పట్టించి ఆరిన తరువాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా చేయడం వలన కూడా జుత్తు ఊడటాన్ని నిరోధించ వచ్చు.

నిమ్మకాయ గింజలు, కొద్దిగా మిరియాలు కలిపి ముద్దుగా నూరుకుని ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి ఆరిన తరువాత స్నానం చేయాలి. పెసలు ఉడికించి ముద్దగా చేసి దానిలో కొద్దిగా మెంతిపొడి కలిపి ఈమిశ్ర మాన్ని తలకు పట్టించి ఆరిన అనంతరం తల స్నానం చేయాలి. ఈ చిట్కా జుత్తు ఊడటాన్ని బాగా నిరోధిస్తుంది.ఒక గ్రాము మిరియాల పొడి, వందగ్రాముల పెరుగులో కలిపి ఈమిశ్ర మాన్ని తలకుపట్టించి, ఆరిన తరువాత తల స్నానం చేయాలి. రోజూ బాదం నూనెతో కుదుళ్ళ నుండి మూడు సార్లు మర్దన చేసుకోవాలి. బాదం నూనె హెయిర్ ఫాల్‌ని బాగా తగ్గిస్తుంది. ఆరోగ్యంగా వుంచుతుంది. జుట్టు కూడా మృదుత్వం సంతరించుకుంటుంది

# ఎడారుల్లో నదులూ, సరస్సులూ ఉంటాయా..?

ఎడారి ప్రాంతాల్లో అక్కడక్కడా కొద్ది కొద్దిగా నీరుండే ప్రాంతాలు ఉంటాయి. వాటిని ఒయాసిస్సులు అని అంటారని మీకు తెలుసుకదూ.. అయితే ఈ ప్రాంతాల్లో నదులూ, సరస్సులు వంటికి కూడా ఉంటాయి. ఆఫ్రికాలో ప్రవహించే నైలునది, అంటార్కిటి కాలో ఉండే 'విడా' అనే సరస్సు ఈ కోవకిందే వస్తాయి.

ఎడారుల్లో ప్రవహించే నదులు ప్రధానంగా రెండు రకాలు కాగా.. వీటిలో మొదటిది ఎడారుల్లో పుట్టి, ఎడారుల్లోనే అంతరించిపోతాయి. ఇలాంటి నదులు సాధారణ రుతువులో మాత్రమే కనిపిస్తుంటాయి. ఇక రెండో రకం నదులు ఎడారుల్లోనే వెలుపల ఇంకెక్కడనో పుట్టి, ఎడారుల గుండా ప్రవహించి, సముద్రంలో కలిసిపోతాయి. ఆఫ్రికాలోని నైలునది, ఆసియాలోని సింధునది ఇలాంటి నదులకు ఉదాహరణగా చెప్పవచ్చు.

కొన్ని రకాల ఎడారులలో సరస్సులు ఉన్నప్పటికీ వాటిలోని నీరు చాలా ఉపయోగపడదు. అప్పుడప్పుడూ కురిసే వానలకి సరస్సుల్లోకి కొత్తనీరు చేరినా, ఆ నీరు అక్కడి వాతావరణానికి త్వరగా ఇగిరిపోవడంవల్ల నీరు లవణాలతో చిక్కగా భరించలేనంత ఉప్పగా ఉంటుంది. ఇదిలా ఉంటే అంటార్కిటికాలో ఉండే 'విడా' సరస్సుకు మాత్రం ఓ ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. సరస్సు చుట్టూ మైళ్లకొద్ది విస్తీర్ణం పొడవునా మంచే ఉంటున్నా, ఈ సరస్సులోని నీరు మాత్రం ఎప్పుడూ గడ్డకట్టదు. ఎందుకంటే.. ఇందులోని నీరు సముద్రం నీటికంటే అధికంగా సాంద్రత కలిగి ఉండటమే. దీనివల్లనే కనిపించే ప్రాంతమంతా మంచుతో గడ్డకట్టుకుపోయినా, ఈ సరస్సులోని నీరు మాత్రం ఉంటుంది.



# ఒత్తిడిని జయించేందుకు సూచనలు

చాలా మంది ఆఫిసు నుంచి వచ్చిరగానే ఇంట్లో వారితో చాలా గరంగరంగా ఉంటారు.దానికి కారణం వారు చేసే ఉద్యోగంలో ఒత్తిడి కారణమని చాలా మంది చెబుతుంటారు. ఇలా ఒత్తిడి నుంచి తట్టుకొవాటానికి కొందరు మద్యపానానికి బానిసలవుతున్నారు. ఉత్పాదన శక్తి గణనీయంగా పడిపోవడానికి ఈ రకమైన మానసిక వత్తిడి ఒక ప్రధాన కారణం.అందుకు కొన్ని పరిష్కార మార్గాలు ఒక సారి పరిశీలించండి... మీరు ఒత్తిడిలో ఉన్నారని మీకు తెలుసు: మీ పని భారం ఎక్కువగా ఉందని భావిం చడం పని మీద నిరాశ, సవాళ్లను ఎదుర్కోలేమోనన్న భయం, పని మీద ద్యాసలేకపోవడం, వంటివి ఒత్తిడికి సంకేతం. ఒత్తిడికి సాధారణ సంకేతాలు డిప్రెషన్ (నిరాశ), అనవసరమైన ఆందోళనలు, అలసట, ఏకాగ్రత కోల్పోవడం, ఆసక్తి లేకపోవటం, తలనొప్పి లేదా అధిక రక్తపోటు వంటి ఆరోగ్యసమస్యలే ఒత్తిడికి సాధారణ సంకేతాలు.

శరీరంలో ఒత్తిడి ఏర్పడితే వెంటనే దానికి సంబంధించిన ర్యాడికల్స్ శరీరంలో తయారు అయిపోతాయి. ఇవి ఎప్పటికప్పు డు శరీరంలో నెగటివ్ పనుల్ని మొదలు పెడతాయి. అందుచేత ఈ పరిస్థితి తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. రోజు వారీ విశ్రాంతి: ఆహారం, పనులకు సమయం కేటాయిస్తుంటారు.

# బాబోయ్ టీ.వీ.లు చూస్తున్నారా..

ఎక్కడపని అక్కడే... అబ్బబ్బ చచ్చిపోతున్నాను. ఈ పిల్లలంతా ఏమైపోయారో ఏమిటో ప్రొద్దున్నే ఎక్కడికి పోతారు ఏ టీ.వీ. దగ్గరో వుండివుంటారు. అవునవును, ఈ టీ.వీ.లు వచ్చిందగ్గర్నుంచి పిల్లలు ఇల్లుపట్టకుండా పోతున్నారు. ప్రక్కింట్లో ఇంకా తలుపులు మూసేవుంచారు. టీ.వీ. చప్పుడేం వినిపించటంలేదు..... ఎదురింట్లో వున్నారో ఏమిటో.

ఎదురింట్లోను లేరు అమ్మగారు అంటూ పనిమనిషి వచ్చింది. పక్క ఇల్లు, ఎదురిల్లుకాక ఎక్కడికి వెళ్ళారో గంట గడిచాక వచ్చారు. 'కలర్ టీ.వీ.లో మహాభారతం చూశాం' అంటూ వీధి చివరవున్న ఆంటీవాళ్లు కలర్ టీ.వీ. కొన్నారు.... అందరికీ చాక్లెట్లు ఇచ్చారు. సంబరంగా చెప్తున్నారు. రాత్రి తొమ్మిది కావస్తోంది. శ్రీవారు వచ్చిన అలకిడికి వెళ్ళి తలుపుతీశాను.... ఐదు నిముషాలు... న్యూస్ హెడ్‌లైన్స్ విని వచ్చేస్తాను.... అంటూ ప్రక్కవాటాలోకి వెళ్ళిపోయారు. అయ్య గారున్నారా అంటూ వచ్చారిద్దరు.......

ఆ......వస్తారు కూర్చోండి అన్నాను. ఎవరూ వెంకటేశమా... రావోయ్ రా... అంటూ లోనట్నుంచి కేక వేశారు. శ్రీవారు... వచ్చినవాళ్ళు కూడా ప్రక్క వాటాలోకి వెళ్ళారు. నాకు తలకొటేసినట్లుగావుంది. చిన్న వరండాలో పెట్టుకున్నారు టీ.వీ. అక్కడ నలుగురుకంటే పట్టరు... వీళ్ళు వెళ్తే వాళ్లు లేచి లోపలికివెళ్లవలసిందే...

ఆయనంటే గౌరవంతో ఏమీ అనరుపైకి.... కాని ఆయన అటువెళ్ళగానే ప్రారంభం. ప్రక్కవాళ్ల సూటీ పోటీ మాటలు. అసలే ఇరుకు.... టీ.వీ. వున్నా చూసే యోగం వుండదు. అంటూ మొదలెడతారు. మీరు ఒక్కరే చూడండి మీకోసం వచ్చినవారిని కూడా అక్కడ కూర్చోపెడతారేం. వాళ్లేంత ఇదవుతారో. ఉష్...అన్నీ నీకు ఇది వాళ్లేం అనుకోరు....న్యూస్ చూస్తే ఫర్వాలేదు లేవే శ్రీవారి ఉవాచ.

ఇక లాభంలేదు వాయిదాల పద్ధతి ఇష్టంలేదు. అప్పుచేయటం అసలే కష్టం. ఒక ఉపాయం తోచింది. కలర్ టీ.వీ. మోజులో బ్లాక్ అండ్ వైట్ అమ్మేస్తున్నారు. అది ఒకటి హాఫ్‌రేట్‌లో వస్తే ఒక బెడద తీరినట్లుయింది. హమయ్య టీ.వీ. కోసం పొరుగిళ్ళకి పరుగులు పెట్టరు.... ఇంటిపట్టున ఉంటారని ఆశపడ్డాను.

వారంరోజులు కాస్త హాయిగానేవుంది. ఇక ఆ తర్వాత ప్రారంభమైంది అసలు గొడవ.....శ్రీవారికి న్యూస్... ఇంగ్లీషేకాదు తెలుగు, హిందీ కూడా చూడాలి. పిల్లలకి సీరియల్స్‌తోపాటు తెలుగు, హిందీవే కాదు అన్ని భాషలవి చూడాలి. వచ్చేవారి సంఖ్య పెరిగింది. లోపలికి, మూలపడేసిన కుర్చీలు కూడా బయట గదిలోకి చేరాయ్ మధ్య చాప పరిస్తే పిల్లల కోసం.... అబ్బే అందరికీ కుర్చీలే కావాలి.

అడిగేవారికి మంచినీళ్లు అందివ్వాలి. అడపాదడపా టీ లు అందివ్వాలి. భోజనాలకి రారు.... ఇంగ్లీషులో న్యూస్ అయ్యాక తాపీగా పదిగంటలకి కంచాల ముందుకి వస్తారు..... ఇక శని, ఆది వారాలైతే సినిమాల హడావిడి క్షణం తీరు బాటు వుండదు. చేతిలో పనులు తెమలవు..... ఎక్కడ పనులు అక్కడే... టీ.వీ. దగ్గరనుండా పిల్లలసలే కదలరు....

చదువులు బంద్ ప్రోగ్రామ్స్ ముగిశాక అన్నం తిని పుస్తకాలు తీయగానే నిద్రలు ముంచుకొస్తాయ్ ఇక చదువేం సాగుతుంది. చదువులు సున్నా:

శనివారం, ఆదివారం వస్తే ఎన్నో పనులు చేసు కోవాలని ఆలోచిస్తాను. అసలు పనులే సాగవు. ఆరోజు ల్లో సినిమాలు ఇక ముఖ్యమైన ప్రోగ్రాములు ఎన్నో. టీ.వీ. కి రెస్టువుండదు. ఇంట్లో వాళ్లకు రెస్ట్ వుండదు. దినమంతా పిల్లలు టీ.వీ.తోనే బిజీఅయిపోతారు. ముఖ్యమైనవి చూడండి దినమంతా చూడడంతో టీ.వీ.వేడెక్కిపోతోంది. కళ్లుపాడయిపోతాయన్నా వినరు.

మావదినగారు తాళాలు బొడ్లో పెట్టుకుని తిరుగుతూ అవసరమైనపుడే టీ.వీ. ఆన్ చేస్తారు. టైముకి భోజనకార్యక్రమం అయిపోయాక మళ్ళీ టీ.వీ. 9 గం.. కేకట్టి పారేస్తారు. పిల్లలు వినేవారు..... కాని మాయింట్లో మాత్రం పిల్లలు వినరు. పరీక్ష రోజుల్లో కూడా ఒకరికి పరీక్ష అయితే మరొకటి వుండవు..... వాళ్లు చదువుకుంటే వీళ్ళు టీ.వీ. పెట్టడం...గోల తగ్గించినా ప్రక్కింట్లో టీ.వీ వెనకింట్లో టీ.వీ. గోల వినబడుతూనే వుంటుంది. ఏకాగ్రతగా చదవటానికి వీలు కుదరటం లేదు.

సినిమా బాగా లేదు అంటూనే సినిమా పూర్తిగా చూడటం. పరమ చెత్త సినిమా అయినా ఓపిగ్గా చూడటమే. ఎక్కడ పనులక్కడే.... ఒక్క పని జరగదు... పనులన్నీ పూర్తి చేసుకునీ టీవీ దగ్గరకి వస్తాను. ఏవైనా కాయగూరలు కోస్తూనో, బట్టలు కుడుతూనో చూడటం నాకలవాటు.... లేకనోతే ఎంతో టైము వృధా అవుతోంది. అవతలపనులు తెమలవు.. ఆడవాళ్లు సీరియల్ అదే పనిగా చూస్తూ వళ్ళు పెంచుకుంటున్నారు.

శని, ఆదివారాలు టీ.వీల దగ్గర మార్చుకుంటే చిరుతిండ్ల ఖర్చులు పెరుగుతున్నాయ్ ప్రకటనలు చూసి విదేశాలలో పిల్లలు విపరీతంగా తినటం సాగించి శరీరాలు పెంచుతున్నారట... తినటం కదలకుండా కూర్చోవడంతో వళ్ళు విపరీతంగా పెరిగిపోతోందట....

తిండి మాట అటుంచి దృష్టిలోపం ఎక్కువవు తోందట ఇది చాలా విచారించవలసిన విషయం.... విశాలమైన గదిలో టీ.వీ కనీసం 6,7 అడుగుల దూరంలో వుండాలి.... దగ్గర్నుంచి చూడటం, ఎక్కువగా, అదేపనిగా చూసే పిల్లలకి తొందరగా కళ్లజోడు ధరించాల్సి వస్తోందట: తస్మాత్‌జాగ్రత్త జాగ్రత్త కళ్ల గురించైనా పిల్లల్ని ఎక్కువగా టీ.వీ చూడనివ్వకూడదు.

ఇంకోక కారణం ఈమధ్యే ఏదో పత్రికలో చూశాను. టీ.వీ. ఎక్కువ సేపు ఆన్‌చేసేటప్పుడు ఒక విధమైన వాయువు, కాలుష్యవాయువు వెడలుతుందట: ఇది ఆరోగ్యానికి హాని కల్గిస్తుందట. గదిలో లైట్లన్నీ ఆర్పివేసి, చీకట్లో బాగ కన్పిస్తుందని చూడకండి. ఆ టీ.వీ. కాంతి కిరణాలు తిన్నగా కళ్లపైబడి, కళ్ళకి హానిచేస్తాయి. టీ.వీ పైభాగాన లేదా వెనకవైపున ఓ తక్కువ వోల్టేజి గల బల్బు వెలిగించాలి. అది మరవకండి. ఇవన్నీ చాలా మందికి తెలిసిన విషయమే అయినా పాటించటంలో నిర్లక్ష్యం చేస్తూంటారు. అదే వద్దంటాను.

ప్రేమ....లేదా హింసా దౌర్జన్యం..... రౌడీ, గుండాయిజం....హత్యలు దోపిడీలు అత్యాచారాలు సినిమాల్లో చూడలేక చాలావరకు తగ్గించేశాం, సినిమాలు చూడటం... అసలు టీ.వీ లు వచ్చాక సినిమాలు తక్కువే చూస్తున్నారు.... కాని ఆ సినిమాల్లో దృశ్యాలే టీ.వీ.ల్లోను ప్రత్యక్షమవుతున్నాయి. తెలుగు సీరియల్ అంత అధ్వానమైనవి మరే భాషా సీరియలుండటంలేదు. ప్రేమలు, డ్యూయట్‌లు పాడటాలు హింసా, హత్యలు క్లోజప్‌లో చూపిస్తూన్నారు. సినీ టెక్నిక్ లన్నీ టీ.వీ నాటకాల్లోను ప్రత్యక్షమవుతున్నాయి. ఫ్లాష్‌బ్యాక్‌లు ఎక్కువై అసలు కథేమిటో అర్థంకాని సీరియల్స్, సస్పెన్సు పేరిట భయంకరమైన దృశ్యాలు చూపిస్తుంటారు. మంచి సీరియల్ చూడటానికి మనం నోచుకో లేదు అది మన దౌర్భాగ్యం. టీ.వీ. వల్ల కొంత విజ్ఞానం పెరుగుతున్నా.... అదే పనిగా చూస్తూ అజ్ఞానంలో పడకుండా వుండటం మనకి, మనపిల్లలకి శ్రేయోదాయకం: అవునంటారా కాదంటారా ఇక అర్ధరాత్రి వరకు టీ.వీ. లు చూడకండి.




# వైఎస్ఆర్-కప్ ట్రోఫీని ఆవిష్కరించిన సీఎం జగన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఈ నెల 21న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురష్కరించుకొని విశాఖలో ప్రారంభం కానున్న వైఎస్ ఆర్-కప్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని శుక్రవారం విశాఖలోని విఎంఆర్ డిఏ పార్క్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. విఎంఆర్ డిఏ పార్క్ ప్రారంభించడంతో పాటు నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంబించిన ముఖ్యమంత్రి విఎంఆర్డిఏ పార్క్ ప్రారంభించిన అనంతరం ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వైఎస్ ఆర్-కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్న తీరు, టోర్నమెంట్ ఉద్దేశ్యం రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. యువతకు క్రీడల పట్ల ఆశక్తి పెంచేందుకు, విశాఖ నుండి అంతర్జాతీయ స్థాయి క్రికెటర్లను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ఆద్వర్యంలో ఈ టోర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. ప్రపంచంలోనే మెట్టమెదటిసారిగా 492 టీంలు పాల్గొంటున్న ఈ టోర్నీ ముఖ్యమంత్రి జన్మదినం రోజున ప్రారంభం కానుంది. విజయానికి చిహ్నంగా జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ముగించిన జనవరి 9వ తేదీన టోర్నీ ముగింపు సంబరాలు జరగనున్నాయి. 14 వేర్వేరు గ్రౌండులలో 18 రోజులు పాటు జరగనున్న ఈ టోర్నమెంటు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ఆంధ్రాయూనివర్శిటీ సంకేతిక సహకారంతో జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న అంపైర్ల, ఇతర సంకేతిక సిబ్బంది పూర్తి పర్యవేక్షణలో క్రికెట్ సంబరాలు జరగనున్నాయి. కార్యక్రమంలో మంత్రులు కన్నబాబు, బొత్స సత్యన్నారాయణ, అవంతి శ్రీనివాస్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిద కార్పోరేషన్ల చైర్మెన్లు, అధికారులు పాల్గొన్నారు.

## 11 రాష్ట్రాల్లో ఒమిక్రాన్.. మొత్తం 101 కేసులు నమోదు


దిల్లీ: యావత్ ప్రపంచాన్ని కలవరపెడుతోన్న కొత్త వేరియంట్ ఒమిక్రాన్.. దేశంలో శరవేగంగా వ్యాపిస్తోంది. ఇప్పటివరకు ఈ వేరియంట్ 11 రాష్ట్రాలకు పాకగా మొత్తంగా 101 కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ శుక్రవారం వెల్లడించింది. అత్యధికంగా మహారాష్ట్రలో 32, దిల్లీలో 22 కేసులు బయటపడినట్లు తెలిపింది. ఆ తర్వాత రాజస్థాన్‌లో 17, కర్ణాటకలో 8, తెలంగాణలో 8, గుజరాత్‌లో 5, కేరళలో 5 కేసులు వెలుగుచూశాయి. ఆంధ్రప్రదేశ్, చండీగఢ్, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో ఒక్కో కేసు చొప్పున నమోదైనట్లు ఆరోగ్యశాఖ పేర్కొంది. దేశంలో కరోనా తాజా పరిస్థితులపై ఆరోగ్యశాఖ నేడు మీడియాతో మాట్లాడింది. గతంలో బయటపడిన డెల్టా కంటే ఒమిక్రాన్ వేగంగా వ్యాపిస్తోందని, ఇప్పటికే 91 దేశాలకు ఈ వేరియంట్ పాకిందని ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న రోజువారీ కరోనా కేసుల్లో 2.4శాతం ఈ వేరియంట్ కేసులేనని తెలిపారు.



పీఎం పాలెం వైజాగ్ కన్వెన్షన్‌లో ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు మనవరాలు నిహారిక, రవితేజ వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం వై ఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు.

## నిత్య సంక్షేమం, నిరంతర అభివృద్ధి జగన్ ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన ఫ్లిప్ కార్ట్ సంస్థ
- కరోనా కల్లోలం అగ్రరాజ్యాలను సైతం సంక్షోభంలోకి నెడితే మనమెంత
- పెండింగ్ లో ఉన్న ఎన్నికల సంస్కరణలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నిత్య సంక్షేమం, నిరంతర అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. జగన్మోహన్ రెడ్డి ప్రబుత్వం పలు కీలక సంక్షేమ పథకాలకు ఈ నెలలో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 21న సంపూర్ణ గృహ హక్కు పథకం, 28 న మిగిలిపోయిన అర్హులకు సంక్షేమ ఫలాలు అందజేయనున్నట్లు తెలిపారు.

ప్రఖ్యాత ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్ కార్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని, ఫ్లిప్ కార్ట్ సిఈఓ, ఇతర సభ్యులు బృందం ఇటీవల ముఖ్యమంత్రితో సమావేశమై ఈ విషయాలు చర్చించారని అన్నారు. ఆర్బికేల ద్వారా వ్యవసాయ ఉత్తత్తుల కొనుగోలు, మత్స్య ఉత్పత్తుల కొనుగోలు మెదలగు విషయాలు చర్చించారని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మంచిధర లభించేలా సహకారం అందించాలని ముఖ్యమంత్రి సంస్థ ప్రతినిధులనను కోరినట్లు తెలిపారు.

ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అమెరికా తన రుణపరిమితిని 2.5 ట్రిలియన్ డాలర్లు పెంచుకోవడానికి కాంగ్రెస్ అనుమతి పొందిందని, ఏపిని అప్పులపాలు చేస్తున్నారని అనవసర రాద్దాంతం చేస్తున్నవారంతా ఈ విషయాన్ని గ్రహించాలని అన్నారు. కరోనా సృష్టించిన కల్లోలం అగ్రరాజ్యాలనే సంక్షోభంలోకి నెడితే మనమెంతని అన్నారు. కేంద్ర ఎలక్షన్ కమీషన్, లెజిస్లేటివ్ డిపార్ట్ మెంట్ల మధ్య పెండింగ్ లో ఉన్న ఎన్నికల సంస్కరణలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఆధార్ కార్డ్ ఓటర్ కార్డు తో అనుసంధానం చేయడం, పెయిడ్ న్యూస్ ను, తప్పుడు అఫిడవిట్లను సమర్పించడాన్ని తీవ్రనేరంగా పరిగణించే నిబంధనలను చట్టబద్దం చేయడం వంటివాటిపై త్వరగా నిర్ణయం తీసుకోవలని సూచించారు.

# జివిఎంసి ప్రాజెక్టులను ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి








విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆద్వర్యంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులతో అభివృద్ధి పరిచిన పలు ప్రాజెక్టులను శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి వి.ఎం.ఆర్.డి.ఎ స్మార్ట్ సిటీ పార్కు నుండి ప్రారంభించారు. శుక్రవారం ఆయన రూ. 33.50 కోట్లతో అభివృద్ధి పరిచిన వి.ఎం.ఆర్.డి.ఎ స్మార్ట్ సిటీ పార్కును, రూ. 7.16 కోట్లతో ఆధునీకరించిన పాత మున్సిపల్ ఆఫీస్, రూ. 4.24 కోట్లతో ఆధునీకరించిన టౌన్ హాలును, జగదాంబ వద్ద 100 కార్లు పార్కింగ్ చేయుటకు రూ. 11.45 కోట్లతో నిర్మించిన మల్టీ లెవల్ కార్ పార్కింగ్ ను, రూ. 4.35 కోట్లతో ఆధునీకరించిన దండు బజార్లోని ఎం.వి.డి. హై స్కూల్ ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు వి. విజయసాయి రెడ్డి, ఎంవివి సత్యనారాయణ, డాక్టర్. సత్యవతి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ వెంకటరమణారెడ్డి, జిల్లా యంత్రాంగం ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.









## సిటీ వాటర్ రెసీలియన్స్ అప్రోచ్ ముగింపు వర్క్‌షాప్ కు హాజరైన నగర్ మేయర్



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : నగరంలో నీటి సామర్థ్యాన్ని మెరుగు పరచగల ప్రాజెక్టును గుర్తించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శుక్రవారం ఆమె జివిఎంసి సమావేశ మందిరంలో సిటీ వాటర్ రెసీలియన్స్ అప్రోచ్ ముగింపు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో నీటి సామర్థ్యాన్ని పెంపొందించే మంచి ప్రాజెక్టును గుర్తించాలని, నీటి నాణ్యత, విపత్తులు సంభవించినప్పుడు వ్యూహాత్మకంగా ఎదుర్కోవడంతో పాటు నష్టాన్ని అంచనా వేసి పునరుద్ధరించడం వంటి చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, అత్యవసర సేవలు, సమన్వయ పాలన, నిధులు సమ కూర్చడం, ఆరోగ్యవంతమైన జీవనం, జీవనోపాధి, ప్రజల ఆర్థిక స్థితిగతులు మొదలైన అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని వర్క్ షాప్ నిర్వాహకులను అభ్యర్థించారు. ఈ సమావేశంలో ఎన్.ఐ.యు.ఎ. నుండి డాక్టర్ ఉదయ భోండే, రాహుల్ సచ్ దేవ, నికితా మదన్, విశాఖా ఝా, ఎస్.ఐ.డబ్ల్యూ.ఐ నుండి డాక్టర్ అలెజాంద్రో జిమెనెజ్, పాంచాలి సైకియా, టి.ఎ.ఆర్.యు. నుండి మార్టిన్ షొలర్, లూయిస్ కన్నెడీ, ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన స్టేక్ హోల్డర్స్ ప్రొఫెసర్ బాల ప్రసాద్, ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ జి పి ఎస్ మూర్తి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రాఫి(ఎన్.ఐ.ఒ.) డైరెక్టర్ సునంద మరియు వారి శాస్త్రవేత్తలు, సైక్లోన్ వార్నింగ్ సెంటర్ ప్రతినిధులు, పరిశ్రమల తరుపున ముఖ్యులు, డాక్టర్ ఎం.వి.వి. మురళీమోహన్, సిటీ అఫీషియల్స్, ఎన్.జి.ఒ.స్, తదితరులు వారి సూచనలు, సలహాలను తెలియజేశారు.

## ఎన్ని పార్టీలు జట్టుకట్టినా.. వైకాపా ఒంటరిగానే పోటీ చేస్తుంది



అమరావతి: తెలుగుదేశం పార్టీ ముసుగులో అమరావతి ఉద్యమం సాగుతోందని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భాజపాతో ఎలాగైనా జట్టు కట్టేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎన్ని పార్టీలు జట్టుకట్టినా వైకాపా ఒంటరిగానే పోటీ చేస్తుందని మంత్రి పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం 3 రాజధానులకు కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు అమరావతి రైతులు చేపట్టిన మహా పాదయాత్ర ముగింపు సందర్భంగా ఇవాళ తిరుపతిలో అమరావతి మహా ఉద్యమసభ నిర్వహించిన విషయం తెలిసిందే. సభకు వైకాపా మినహా అన్ని రాజకీయ పక్షాల నేతలు హాజరై సంఘీభావం తెలిపారు. ఈనేపథ్యంలో పెద్దిరెడ్డి కీలక వ్యాఖ్యలుచేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com